teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 110 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 15 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేయనున్న సీఎం

**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ శుభవార్తకు అవకాశం**



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (గురువారం) ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు సమాచారం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుభవార్త చెప్పే అవకాశముంది. నేడు గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. కొత్తగా

మిగతా 2 లో

## ఈ నెలాఖరులో ప్రారంభంకానున్న ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్

**రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లను అందజేస్తాం :మంత్రి పొంగులేటి**



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి సర్కార్ పేదలకు గుడ్ న్యూస్ అందించింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌కు సంబంధించి అర్హత కలిగిన వారికి తీపికబురు అందించేందుకు సిద్ధం అవుతోంది. ఈ నెలాఖరులోపే ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లను అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో అధికారులు ఇండ్లకు సంబంధించి డిజైన్‌పై కసరత్తు పెంచేశారు. ఇప్పటికే నాలుగైదు రకాల డిజైన్లు రెడీ చేసినట్టు ఈ నెలాఖరులో ప్రారంభంకానున్న ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ తెలిసోంది. సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన డిజైన్లపై సమీక్ష నిర్వహించాల్సి ఉంది. అనుమతి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లకు తుది అనుమతులు రానున్నాయి. అంటే ఇంకొన్ని రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఉంటాయో డిజైన్ తెలిసిపోనుంది.



## నేడు మూడో విడుత.. రైతు రుణమాఫీ

**నేటితో పరిపూర్ణం కానున్న రూ. 2 లక్షల "రైతు" రుణ మాఫీ**

వైరా వేదికగా అట్టహాసంగా ప్రారంభంకానున్న మాఫీ ప్రక్రియ

రైతుల ఖాతాల్లో జమకానున్న రుణమాఫీ సొత్తు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): చరిత్రాత్మకమైన రుణమాఫీ అంకం నేటి (గురువారం ఆగస్టు 15)తో పరిపూర్ణం కానుంది. రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఖమ్మం జిల్లా వైరా వేదికగా సాగే ఈ కార్యక్రమానికి అట్టహాసంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. భారీ వేదికను ఏర్పాటు చేశారు. మువ్వన్నెలతో వేదికను తీర్చిదిద్దారు. రైతులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ఖమ్మం


మిగతా 2 లో

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంకోర్టు ఆదేశాలు

**రాష్ట్ర హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే**

**తెలంగాణ ప్రభుత్వానికి భారీ రిలీఫ్**


**నాలుగు వారాలకు వాయిదా పడ్డ విచారణ**



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో, తెలంగాణ ప్రభుత్వానికి భారీ రిలీఫ్ దక్కింది. కొత్తగా ఎమ్మెల్సీలను

మిగతా 2 లో

## అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్స్ ప్రారంభించిన రాష్ట్రపతి



న్యూ ఢిల్లీ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రోజున రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్స్ 2024ను ప్రారంభించారు. ఉద్యాన్ శుక్రవారం నుండి ప్రజలకు తెరవబడుతుంది మరియు

మిగతా 2 లో



## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాక్

**మెట్రో స్టేషన్‌లో ఉన్న ఉచిత పార్కింగ్‌ను ఎత్తివేస్తూ నిర్ణయం**

హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. మెట్రో స్టేషన్‌లో ఉన్న ఉచిత పార్కింగ్‌ను ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. మొన్నటి వరకు నాగోల్ మెట్రో స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ఉచితి పార్కింగ్‌ను తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం వరకు ఉచితంగా ఉన్న పార్కింగ్ స్థానంలో పార్కింగ్ ఛార్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో ఇది చూసిన ప్రయాణికులు ఒక్కసారిగా కంగుతిన్నారు. రాత్రికిరాత్రి ఛార్జీలు పెట్టడం ఏంటని అంటూ మెట్రో నిర్వహకులపై విరుచుకుపడ్డారు. ఎల్ అండ్ టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఇకపై నాగోల్


మిగతా 2 లో

## కేసీఆర్‌ను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రిక**

**సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోన్న ఫోటో**

**బీఆర్ఎస్ పార్టీ వర్గాలు, కేసీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం**




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించింది. ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రికను తయారు చేశారు. దీంతో దీనికి సంబంధించిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. మెదక్ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలో కేసీఆర్ పేరును ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మెల్యేల తర్వాత చేర్చారు. తెలంగాణ ఉద్యమ నాయకుడైన ఆయన పేరును ఈ విధంగా చివర్లో ఉంచడంపై బీఆర్ఎస్ పార్టీ వర్గాలతో పాటు కేసీఆర్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు

మిగతా 2 లో

## రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుకానున్న 223 గ్రామ పంచాయతీలు

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత బీఆరెస్ ప్రభుత్వ హయంలో కొత్తగా 223గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ అసెంబ్లీ, మండలిలు బిల్లును ఆమోదించాయి. ఆ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. గత గవర్నర్ రాధాకిషన్ ఆమోదం తెలపడంతో కొత్త పంచాయతీలపై ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త పంచాయతీల సమాచారాన్ని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు జిల్లాలకు చేరవేశారు. ఇప్పటి వరకు 12,769 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 12,992 పంచాయతీలకు చేరాయి. వీటిలో ములుగు జిల్లా కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది.



## మహిళల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై దుష్ప్రచారం

**మంచి చెడు అనేది వ్యక్తిగత ప్రవర్తన**

**ప్రతిపక్షాలకు మహిళలంటే ఎందుకు ఆక్రోశం**

**దుష్ప్రచారం మండిపడ్డ రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క**

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే దానిపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే మహిళలు తిరుగుబోతులు అనేలా కొంతమంది యూట్యూబ్ చానెళ్లలో దుష్ప్రచారం చేస్తున్నారని మంచి చెడు అనేది వ్యక్తిగత ప్రవర్తన ఆధారంగా ఉంటుందని

మిగతా 2 లో



## మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన మెడికోలు**

**గాంధీలో జూనియర్ డాక్టర్లు నిరసన**

హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ గాంధీలో జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. కలకత్తాలో మెడికల్ విద్యార్థి మీద జరిగిన దాడికి కారణం అయిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఘటనపై

మిగతా 2 లో

## ఈ నెల చివరి వారంలో విడుదల టిఎస్ డీఎస్సీ ఫలితాలు

**ఫలితాల విడుదలకు అధికారులు కసరత్తు**



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలె నిర్వహించిన డీఎస్సీ పరీక్షల తుది ఫలితం ఈ నెలలో విడుదల చేయుటకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయగా మొత్తం 2,79,966 మంది అభ్యర్థులు

మిగతా 2 లో



## ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని ప్రచారం

**అవాస్తవమని స్పష్టం చేసిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం**



## జాతీయ జెండా ఎగురవేసేందుకు మంత్రులు, చైర్మెన్లకు బాధ్యతలు

**ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): పంద్రాగస్ట్ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసేందుకు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ల చైర్మెన్లకు బాద్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ మేరకు

మిగతా 2 లో

## పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన

మొదటి పేజీ తరువాయి



సక్సెస్ ఫుల్ గా జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన సక్సెస్ ఫుల్ గా జరిగిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థ ను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు నా పోటీ ప్రపంచంతోనే అని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభ జిం చి అభివృద్ధి చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ ఫ్యూచర్ సిటీగా మారనుంది. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం ఆగస్టు 14, 2024 హైదరాబాద్ లోని కోకాపేట్లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. కాగ్నిజెంట్ కు మేం వంద శాతం సపోర్ట్ చేస్తామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి రంగంలో హైదరాబాద్ రాణిస్తోంది. తెలంగాణలో అత్యధికంగా ఉద్యోగాలిచ్చిన రెండో సంస్థ కాగ్నిజెంట్ అన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి భద్రత, లాభం ఉంటుంది. పెట్టబడులు పెట్టేవారిని మా ప్రభుత్వం రక్షణ ఇస్తుంది హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

## అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్స్ ప్రారంభించిన రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

సందర్శకులు సెప్టెంబర్ 15 వరకు సందర్శించవచ్చు. అమృత్ ఉద్యాన స్ఫూర్తితో యువకులను వెలిగించేందుకు పాఠశాల విద్యార్థులకు బటన్ బ్యాడ్జీలు పంపిణీ చేయనున్నారు. మరొక కొత్త భౌతిక సెటప్ అనేది ఇంటరాక్టివ్ సౌండ్ పైప్ ఎగ్జిబిట్. ఇది పిల్లలు ధ్వనిశాస్త్రం యొక్క మనోహరమైన ప్రపంచాన్ని ప్రత్యక్షంగా అనుభవించడానికి అనుమతిస్తుంది. సందర్శకులకు ప్రత్యేకమైన మరియు పర్యావరణ అనుకూలమైన సీడ్ పేపర్స్ మెమెంటో కూడా అందించబడుతుంది. ఈ సంవత్సరం మొదటి సారిగా, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న ఉద్యానవనం చూసేందుకు క్రీడాకారులను ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాల నుండి ఉపాధ్యాయులు వచ్చి వాటి వైభవంగా పుష్పాలను వీక్షించాలని కోరారు. సందర్శకుల సౌకర్యార్థం సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుండి ఉచిత షటిల్ బస్సు సర్వీస్ కూడా అందుబాటులో ఉంటుంది. అనేక రకాలైన వేసవి వార్షికోత్సవాలు, బోన్సాయ్ గార్డెన్, సెంట్రల్ లాన్ వద్ద అరుదైన మరియు అన్యదేశ పుష్పాల ప్రకృతి దృశ్యం, లాంగ్ గార్డెన్‌లోని పొడుగుచేసిన రోజ్ గార్డెన్ మరియు గంభీరమైన మర్రి తోటలు ఉద్యాన్‌లోని కొన్ని ప్రధాన ఆకర్షణలు. ట్రీ హౌస్, నేచర్ క్లాస్‌రూమ్‌తో కూడిన బాల్ వాటికా మరియు వేసవి వార్షికోత్సవం సందర్భంగా పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అనేక ఫీచర్లు. రాష్ట్రపతి భవన్ వెబ్‌సైట్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.

## జాతీయ జెండా ఎగురవేసేందుకు మంత్రులు, చైర్మెన్లకు బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేశారు. ఉప ముఖ్యమత్రి భట్టి విక్రమార్క ఖమ్మంలో, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్లో, మండలి చైర్మెన్ గుత్త సుఖేందర్రెడ్డి యాదాద్రి భువనగిరిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్లో, తుమ్మల నాగేశ్వర్రావు భద్రాద్రి కొత్తగూడెంలో, కరీంనగర్లో శ్రీధర్ బాబు, మహబూబ్నగర్లో జూపల్లి కృష్ణారావు, ములుగులో సీతక్క, నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ, సిద్దిపేటలో పొన్నం ప్రభాకర్, హనుమకొండ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరిస్తారు.మహ్మద్ అలీ షబ్బీర్ అదిలాబాద్లో, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాలలో, జయశంకర్ భూపాలపల్లిలో పోదెం వీరయ్య,జనగామలో బీర్ల ఐలయ్య, జోగులాంబ గద్వాల్లో ఏపీ జితేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. పటేల్ రమేశ్ రెడ్డికామారెడ్డిలో, ఆసిఫాబాద్లో బండ ప్రకాశ్, మహబూబాబాద్లో రామచందర్ నాయక్, మంచి ర్యాలలో హర్కార వేణుగోపాల్, మెదక్లో కే కేశవరావు, మేడ్చల్లో పట్నం మహేందర్ రెడ్డి, నాగర్కర్నూల్లో జి.చిన్నారెడ్డి, నారాయణపేటలో గుర్నాథ్ రెడ్డి, నిర్మల్ లో సిరిసిల్ల రాజయ్య. అనిల్ ఎరవత్రి నిజామాబాద్లో, పెద్దపల్లిలో నేరెళ్ల శారద, రాజన్న సిరిసిల్లలో ఆది శ్రీనివాస్, వనపర్తిలో ప్రీతం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

## కేసీఆర్‌ను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఎక్కడ సభ పెడితే అక్కడ రేవంత్ బూతులు మాట్లాడేవారు. అయితే, రేవంత్ రెడ్డిని చుసి కాంగ్రెస్ నేతలు కూడా అదే విధంగా మితిమీరి నడుచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నందుకు విబేధాలు ఉన్నా.. రాష్ట్రానికి తొలి సీఎం అయినందుకు ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని ప్రజలు కూడా అంటున్నారు. మరోవైపు ఆహ్వాన పత్రికలో చివర్లో పెట్టి రేవంత్ సర్కార్ తమ కుంచిత స్వభావాన్ని మరొక్కసారి బయపెట్టుకుందని పార్టీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ వింత చేష్టలు, విపరీత బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు, సమయం వచ్చినప్పుడు తగురీతిలో జవాబు చెబుతారని మరికొందరు పార్టీ అభిమానులు అంటున్నారు.

## ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని ప్రచారం



హైదరాబాద్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా కొందరు చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి సంస్థ తీసుకొస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది. ఈ మేరకు సదరు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు.

# నేడు మూడో విడుత.. రుణమాఫీ



మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని సీతారామా ప్రాజెక్టును నేడు ప్రారంభించనున్నారు. మూడు పంప్ హౌస్ లను ఒకే సారి ప్రారంభించేలా అధికారులు ప్లాన్ చేశారు. పూసుగూడెం పంప్ హౌస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. అదే సమయంలో కమలాపురం పంప్ హౌస్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేస్తారు. జీ కొత్తూరు పంప్ హౌస్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి వైరా చేరుకుంటారు. అక్కడే తుది విడుత రుణమాఫీకి సంబంధించిన చెక్కును అందిస్తారు. ఆ వెంటనే రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొత్తు జమవుతుంది.

**రద్దయిన రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ**

ప్రభుత్వం రుణ మాఫీ విషయంలో గొప్పలు చెప్పుకొని ఆగస్ట్ 15న రాహుల్ గాంధీని తీసుకొని వచ్చి వరంగల్లో కృతజ్ఞత సభ పెడతాం అని రేవంత్ రెడ్డి ప్రకటించి రాహుల్ గాంధీని కూడా కలిశారు. కానీ రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ మాత్రం రద్దయింది.రుణ మాఫీ విషయంలో కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో ప్రజల్లో నుండి పాజిటివ్ రెస్పాన్స్ స్పందన రాకపోవడంతో సభ రద్దయినట్లు సమాచారం.రుణ మాఫీ వెనకున్న అసలు కారణాలు ఏంటి అని చూస్తే.40 లక్షల మంది రైతులకు రూ. 32 వేల కోట్లతో రుణ మాఫీ చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా రెండు విడతల్లో కలిపి 17.75 లక్షల మందికి రూ. 12.22 వేల కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించింది. ఆగస్ట్ 15న చివరి మూడో విడతలో మరో రూ. 6 వేల కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.రుణ మాఫీకి చెప్పింది రూ. 32 వేల కోట్లు అయితే ఇచ్చింది, ఇవ్వబోయేది కలిపితే రూ. 18 వేల కోట్లు మాత్రమే కావడం.. చెప్పిన దాంట్లో సగం మంది రైతులకే రుణ మాఫీ కావడంతో రైతుల నుండి వ్యతిరేకత వస్తుంది.మరోవైపు జూన్ నెలలో ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం రైతుబంధు ఆపి రుణ మాఫీ పేరిట టైం పాస్ చేస్తున్నారు అనే భావనలో రైతాంగం ఉంది.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై దుష్ప్రచారం



మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రతిపక్షాలకు మహిళలంటే ఎందుకు ఆక్రోశం అని ప్రశ్నించారు. ఇందంతా మహిళా లోకం ఆలోచన చేయాలన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్త్రీనిధి సర్వసభ్య సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. స్త్రీనిధి అంటే మహిళల ఆర్థిక భద్రత అని, మహిళా సంఘాలు చురుకుగా పని చేయాలన్నారు. సమాజం సంతోషంగా ఉండాలంటే మహిళల ఆర్థిక ప్రగతి అవసరం అని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని అందువల్లే కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. స్త్రీనిధి సభ్యులు చేసే ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శిల్పారామంలో మార్కెటింగ్ కోసం స్టాల్స్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, స్కూల్స్ యూనిఫామ్స్ బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో అభివృద్ధి అంతా ఒకే ప్రాంతానికి పరిమితం అయిందని విమర్శించారు.

**'మార్పు' స్పెషల్ డ్రైవ్:**

మహిళ భద్రత పెద్ద సవాలుగా మారిందని బయటకు వెళ్లిన మహిళ సురక్షితంగా ఇంటికి చేరుతుందనే నమ్మకం లేకుండా పోయిందన్నారు. కోల్ కతా మెడికోపై జరిగిన ఘటనను గుర్తు చేశారు. అన్ని చోట్ల పోలీసుల చేత భద్రత అనేది వీలు పడకపోవచ్చని అటువంటి తరుణంలో మహిళల రక్షణ విషయంలో మహిళా సంఘాలు యాక్టివ్ గా పనిచేసే అవసరం ఉందన్నారు. ఈ సమాజంలో ఆర్థిక భద్రతతో పాటు సామాజిక రక్షణ అవసరం అని అందువల్ల 'మార్పు' అనే పేరుతో ఒక స్పెషల్ డ్రైవ్ ను ప్రవేశపెట్టబోతున్నామని చెప్పారు. దీని ద్వారా మహిళల రక్షణపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినందుకు మన రాష్ట్రంలోనూ రెండు మూడు ఎన్ కౌంటర్లు జరిగాయని అయినా మార్పు రాలేకపోయిందన్నారు. అందువల్ల మహిళలను గౌరవించడం మన ఇంటి నుంచే, తరగతి గది నుంచే అవగాహన కల్పించే బాధ్యత స్త్రీనిధిలో సభ్యులుగా ఉన్న 64 లక్షల మంది సభ్యులపై ఉందన్నారు.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాక్




మొదటి పేజీ తరువాయి

మెట్రో స్టేషన్ వద్ద వాహనాలు పార్కింగ్ చేయాలంటే డబ్బులు చెల్లించాల్సిందే. బైకును మినిమం 2 గంటల వరకు పార్క్ చేస్తే రూ.10 చెల్లించాల్సి ఉంటుంది. 8 గంటల వరకు పార్కింగ్ చేస్తే రూ.25, 12 గంటల వరకు రూ.40 కట్టాలి. అలాగే కార్లకు మినిమం 2 గంటల వరకు పార్క్ చేస్తే రూ.30 చెల్లించాలి. అదే 8 గంటల వరకు రూ.75, 12 గంటల వరకు అయితే రూ.120 చొప్పున ధరలను నిర్ణయించారు. ఈ ధరలను పేర్కొంటూ బోర్డును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే దీనిపై ఎల్అండ్‌టీ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఆగస్టు 25వ తేదీ నుంచి, మియాపూర్ స్టేషన్‌లో సెప్టెంబర్ 1వ తేదీ నంఉచి పార్కింగ్ ఫీజులను వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. వివిధ సిస్టమ్స్ పనితీరును, సమర్థతను పరీక్షించేందుకు పైలట్ ప్రాతిపదికన నాగోల్ పార్కింగ్ ఫెసిలిటీలో మంగళవారం ట్రయల్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు మధ్య స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే వాహనదారుల కోసం బయో-టాయ్‌లెట్లు, మెరుగైన భద్రత కోసం 24/7 సీసీటీవీ నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఇక పార్కింగ్ ఫీజు చెల్లింపుల కోసం యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ సహాయంతో చెల్లింపులు చేసేలా వ్యవస్థ తీసుకురానున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి పూట మెరుగైన విజిబులిటీ కోసం మంచి లైటింగ్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన పార్కింగ్ అనుభవాన్ని ప్రయాణికులకు అందించేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు చెబుతున్నారు. కానీ ప్రయాణికులు మాత్రం ఇది తమకు కచ్చితంగా భారంగా మారుతుందని వాపోతున్నారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంకోర్టు ఆదేశాలు




మొదటి పేజీ తరువాయి

నియమించకుండా కూడా స్టేటస్ కో విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోరగా గవర్నర్ నామినేట్ చేయడాన్ని తాము అడ్డుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది. దీనితో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం కేసులో తెలంగాణ ప్రభుత్వానికి బుధవారం సుప్రీంకోర్టు ఊరట లభించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా కూడా స్టేటస్ కో విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును అభ్యర్ధించారు. గవర్నర్ నామినేట్ చేయడాన్ని తాము అడ్డుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే, గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. ఎమ్మెల్సీలను ఎప్పటికప్పుడు నియామకాల చేపట్టడమన్నది ప్రభుత్వ విధి అని పేర్కొంది. గత ప్రభుత్వం నియమించిన తమను కాదని కొత్త ప్రభుత్వం ఎమ్మెల్సీలను నియామకం చేపట్టడంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని నిలుపుదల చేయాలని పిటిషన్ లో కోరారు. కొత్త ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ప్రభుత్వం, గవర్నర్ ఎలాంటి చర్యలు తీసుకున్నా, సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ నియామకాలను గవర్నర్ పక్కన పెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోదండరాం, అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీలుగా ఆమోదం తెలిపారు. వీరిద్దరి నియామకంలో గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్సీ నియామక గెజిట్ కొట్టివేస్తూ.. కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై నేడు సుప్రీంకోర్టు స్టే విధిస్తూ నిర్ణయం వెల్లడించింది.

## మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి

మొదటి పేజీ తరువాయి

సీబీఐ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజ్ లో రెసిడెంట్ డాక్టర్లకు, జూనియర్ డాక్టర్లకు కనీస వసతులు లేవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ సిబ్బందితో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వార్డు లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని..మెడికోలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉన్నపటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు స్పందించే వరకు తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని జూనియర్ డాక్టర్లు తెలిపారు.

## ఈ నెల చివరి వారంలో విడుదల టిఎస్ డీఎస్సీ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు మాత్రం 2,45,263 మంది హాజరయ్యారు. పోస్టుల వారీగా చూస్తే 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి. కాగా అలాగే టిఎస్ డీఎస్సీ 2024 ఫలితాలను కూడా ఈ నెల చివరి వారంలో విడుదల చేయనున్నారు. ఎలాగైన సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు నియాక పత్రాలను అందజేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. త్వరలోనే దీనికి సంబంధించి ప్రకటన జారీ చేయనున్నారు. ఐతే ఇప్పటికే ts dsc 2024 'కీ' ని విద్యాశాఖ అధికారులు తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులకు 'కీ'పై అభ్యంతరాలను ఆగస్టు 13వ తేదీ నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు తెలపవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు.

## గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేయనున్న సీఎం



మొదటి పేజీ తరువాయి

రేషన్ కార్డులను మంజూరు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమయింది. కొన్ని ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం లక్షల సంఖ్యలో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వారందరికీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున అనుకూలమైన వార్తను చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. కొన్ని ఏళ్ల నుంచి...తెలంగాణలో ఆరేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కార్డులను మంజూరు చేయాలని నిర్ణయించింది. అయితే దీనిపై మంత్రి వర్గ ఉప సంఘాన్ని కూడా నియమించింది. ఇటీవల సమావేశమైన మంత్రి వర్గ ఉప సంఘం కొంత మేర దీనిపై చర్చించి కొన్ని నిబంధనలను రూపొందించినట్లు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల వార్షికాదాయం ఉన్న వారికి తెలుపు రంగు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఉప సంఘం సిఫార్సు చేసినట్లు తెలిసింది. అలాగే మాగాణి భూమి మూడు ఎకరాలు, మెట్ట ఏడు ఎకరాలుంటే అర్హులుగా పరిగణించాలని నిర్ణయించారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై...దీంతో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ తెలంగాణలో వేగవంతం చేసేందుకు రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం మంచిదన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది. నిరుపేదలకు మాత్రమే సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందించాలని నిర్ణయానికి వచ్చింది. అందుకే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కొన్ని హామీలను రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాకపోవడంతో వాటిని అమలు చేయలేదు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ అయితే వాటి ప్రకారం ప్రభుత్వ పథకాలను మంజూరు చేయవచ్చు. మహిళలకు నెలకు 2,500 రూపాయలు, గృహజ్యోతి వంటి పథకాలను అమలు చేసే వీలుంటుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుంది. దీంతో రేపు గోల్కొండ కోటలో రేవంత్ రెడ్డి ప్రసంగంలో రేషన్ కార్డుల ప్రస్తావన ఉంటుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# విశ్వ క్రీడల్లో వివాదాలు

పారిస్ ఒలింపిక్స్‌ను కొన్ని వివాదాలు చుట్టుముట్టాయి. లింగ అర్హత, డ్రగ్స్, యాంటీ సెక్స్ బెడ్‌లు, బాక్సింగ్ పాయింట్లు ఇలా ఎన్నో వివాదాలు విశ్వ క్రీడల్లో జరిగాయి. డ్రగ్స్ కొనేందుకు యత్నించిన ఆస్ట్రేలియ హాకీ జట్టు ఆటగాడు టామ్ క్రెయిగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్రెయిగ్‌ను విచారణ కోసం యాంటీ డ్రగ్ విభాగానికి అప్పగించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై క్రెయిగ్ క్షమాపణలు చెప్పాడు. తాను ఘోరమైన తప్పు చేశానని... తన చర్యకు పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఈజిప్టుకు చెందిన 26 ఏళ్ల ఒలింపిక్ రెజ్లర్ మొహమ్మద్ ఇబ్రహీంను అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. మొహమ్మూద్ టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. పారిస్ కేఫ్ వెలుపల వెనుక నుంచి ఒక మహిళను పట్టుకున్నందుకు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పారిస్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. స్వదేశానికి వెళ్లే కొద్ది గంటల ముందు మొహమ్మూద్ ఈ పని చేశాడుఒలింపిక్ విలేజ్ నుంచి అందంగా ఉందన్న కారణంతో పరాగ్వే స్విమ్మర్ లువానా అలోన్సోను పంపించేయడం కూడా వివాదం రేపింది. ఆమె అందం కారణంగానే బయటకు పంపిచారనే ప్రచారం జరిగింది. ఆమె అందంతో జట్టులోని ఇతర ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తోందన్న కారణంతో అలోన్సోను స్వదేశానికి పంపించేశారు. ఆమె పరాగ్వే జట్టులో అనుచితమైన వాతావరణాన్ని సృష్టించిందని పరాగ్వే ఒలింపిక్ కమిటీ వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఓ అథ్లెట్‌కు ఊహించని విధంగా ఓటమి ఎదురైంది. పురుషుల పోల్ వాల్ట్ ఈవెంట్లో పురుషాంగం తగిలి... ఫ్రెంచ్ అథ్లెట్ ఆంథోనీ అమ్మిరాటికి పతకం చేజారింది. జంప్ చేస్తున్నప్పుడు జననాంగం పోల్‌కు తగిలడంతో అతను నాలుగో స్తానంలో నిలిచాడు. అయితే ఇదే ఇప్పుడు అంథోనీకి పోర్న్ సినిమాల్లో బోలెడు ఆఫర్లను తెచ్చిపెట్టింది. పోర్న్ సినిమాల్లో నటిస్తే 2, 50,000 డాలర్లు ఇస్తామని కూడా అంథోనీకి ఆఫర్ లెటర్ వచ్చింది. అయితే అతడు దానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. ఈ ఒలింపిక్స్‌లో లింగ అర్హత వివాదం తీవ్ర కలకలం రేపింది. సాక్షాత్తూ ఇటలీ ప్రధాని మెలోని కూడా దీనిపై స్పందించాల్సి వచ్చింది. మహిళల కుస్తీల్లోకి ఎక్స్, వై క్రోమోజోమ్‌లు ఉన్న అథ్లెట్లను ఎలా అనుమదిస్తారని చాలామంది ప్రశ్నించారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ మొత్తం 7 పతకాలు సాధించే అవకాశం ఉన్నా.. కేవలం 6 పతకాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో భారత్ మరో 7 పతకాలు సాధించి ఉండేది. కానీ, ఈ పతకాలు తృటిలో మిస్ అయ్యాయి. గల్లంతైన ఆ 7 పతకాల వివరాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.ఈ ఒలింపిక్స్‌లో మను భాకర్ అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే, మను భాకర్ పతకం సాధించే అవకాశం ఉంది. ఆమె 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలో పతకం సాధించలేదు. కానీ, తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది.బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీఫైనల్‌కు చేరాడు. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13–21, 21–16, 21–11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓడిపోయాడుమహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచింది.మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచిందిమిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్ భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాంస్య పతక పోరులోనూ ఈ జోడీ ఆడింది. ఈ మీట్‌లో భారత్‌కు మరో పతకం వస్తుందని అంతా భావించారు. కానీ, అమెరికాకు చెందిన కేసీ కౌఫోల్డ్, బ్రాడీ ఎలిసన్ 2–6తో ధీరజ్ బొమ్మదేవర, అంకితా భకత్ జోడీని ఓడించి పతకం సాధించాలనే భారత్ కలను నీరుగార్చారు. ఇక్కడ కూడా ఈ భారత జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది.భారత షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచ్చింది. అతను 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే, క్రొయేషియా ఆటగాడు మారిసిక్ మిరాన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు. దీంతో భారత్ మరో పతకం సాధించాలన్న కల చెదిరిపోయింది.భారత స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుంచి దేశంలోని కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి చాను రజత పతకం సాధించింది. ఆమె నుంచి ఈసారి బంగారు పతకం ఆశించారు. అయితే, కేవలం 1 కేజీతో నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందిమహిళల రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో వినేశ్ ఫోగట్ ఫైనల్ చేరింది. అయితే, ఫైనల్స్‌కు ముందు బరువు పెరగడంతో ఆమె అనర్హురాలైంది. ఈ ఘటన జరిగి ఉండకపోతే భారత్‌కు బంగారు పతకం లేదా రజత పతకం వచ్చి ఉండేదిఇమానే ఖలీఫ్ ఉదంతం అయితే కొన్నిరోజులపాటు క్రీడా ప్రపంచాన్ని ఊపేసింది. ఒలింపిక్ ఆరంభ వేడుకల్లో లాస్ట్ సప్పర్ పేరడిపైనా వివాదం చెలరేగింది. ట్రంప్ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఒలింపిక్ నిర్వహణ కమిటీ క్షమాపణలు కూడా చెప్పింది

# స్వాతంత్ర్య వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మైదానంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేడుకలు నిర్వహణపై మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య ముఖ్య అతిథిగా ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. పటిష్ఠ భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు, రిహార్సల్స్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జెండా ఆవిష్కరణ, ముఖ్య అతిథి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాలు ప్రధానాలను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎలాంటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులకు త్రాగునీరు, ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అసెట్స్ పంపిణి చేయనున్నందున ఆయా శాఖల అధికారులు లబ్ధిదారులతో అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 8.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తామని, మైదానంలో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వుంటుందని కలెక్టర్. పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

**రైతన్నలకు అండగా కాంగ్రెస్ పార్టీ**
**నేడే మూడో విడుత రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ**
**అన్ని మండలాలలో సంబరాలు నిర్వహించాలి అని పిలుపు**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్**



ములుగు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా రైతన్న లకు కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు జరిగిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని ఇచ్చిన మాట ప్రకారం మూడు విడుతలో రైతు రుణమాఫీ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు మంత్రి ధనసరి అనసూయ సీతక్కలకు ధన్యవాదములు తెలుపుతూవరంగల్ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చే జరిగిన రైతు డిక్లరేషన్ లో రైతును రాజు చేయడం కోసం పనిచేసే ప్రభుత్వం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ యే అని రైతన్న లకు రుణమాఫీ ని చేసింది 2004 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2024 ఈనాటి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ ఏకకాలం చేసిన ఘనత ఒక చరిత్ర అదేవిధంగా ఇచ్చిన హామీ ని కచ్చితంగా నెరవేర్చింది ఒక్క కాంగ్రెస్ పార్టీ నే అని మరోసారి నిరూపించడం జరిగింది, మూడో విడుత లో సుమారుగా 6 లక్షల మంది రైతన్నల కుటుంబాలకు రైతు రుణమాఫీ 2 లక్ష రూపాయల వరకు వున్నా రైతులకు రుణాలు మాఫీ కానున్న సందర్భంగా అన్ని మండల కేంద్రలలో రైతు సోదరులు, జిల్లాలోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, జిల్లా,మండల, గ్రామ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని సంబరాలు నిర్వహించాలని కోరారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని పరకాల

**– పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా**
**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అధ్యక్షతన పలు అభివృద్ధి పనుల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదాని హెచ్చరించారు. అదేవిధంగా



వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల పురోగతి గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల వారీగా వాటి పురోగతి, తదితర వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. వర్షాల కాలం దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డ్రైనేజీ డ్రైనేజీలను విధిగా శుభ్రం చేసి దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభానికి ఆహ్వానం



**: భూక్య జంపన్న**

ఏటూరు నాగారం, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): బుధవారం ఏటూరునాగారంలో టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్వగ్రామమైనటువంటి ఏటూరునాగారం స్వగృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి కుల మత భేద రాజకీయాలకు అతీతంగా ప్రారంభం కానున్న జంపన్న చారిటబుల్ ట్రస్ట్ కి ఆహ్వానం ఇచ్చిన జంపన చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న. వీరితో పాటు ఏటూరునాగారం ఐటిడిఏ ఏపీవోకి మరియు తుడుం దెబ్బ నాయకులకి శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారుల వారికి మరియు ప్రజా ప్రతినిధులకు ముఖ్య నాయకులకు మీడియా మిత్రులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు అందరికీ గాను ఆహ్వానం పలికిన జంపన్న. ఈ కార్యక్రమంలో విక్రమ్ యాదవ్ కొంపెల్లి రాజు బిక్షపతి గౌడ్ సాగర్ జరుకుల పవన్ చంటి తదితరులు పాల్గొన్నారు

# మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా





పరకాల, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): గీసుగొండ మండలం మచ్చాపూర్, గంగదేవిపల్లి గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన కంబాల శ్రీనివాస్, మామిండ్ల లక్ష్మీ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిడబ్ల్యూఎంసీ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కక్కర్ల అనుదీప్, అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్ఎంపీ డాక్టర్ రఫీలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ యోగి చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని నివాళీలు



హన్మకొండ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ఇటీవలే మరణించిన పాత్రికేయులు కీ.శే గొట్టేముక్కల యుగేందర్ రెడ్డి (యోగి ), కుమార్తె కీ. శే ఆద్య రెడ్డి చిత్రపటానికి బుధవారం రోజు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నివాళీలు అర్పించారు. ఎంతో అన్యోన్యముగా ఉంటూ, పాత్రికేయ వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చే యోగి మరణం చాలా భాధకారం అని అన్నారు వారి మృతి సంతాపం తెలుపుతూ,మౌనం పాటించారు.భవిష్యత్ లో యోగి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# గంజాయి ద్వంసం

నల్లగొండ: నార్కట్ పల్లి మండలం, గుమ్మలబావి ఫైరింగ్ రేంజ్ లో పలు కేసులో పట్టుబడిన గంజాయిని డ్రగ్ డిస్ట్రిక్షన్ కమిటీ సమక్షంలో నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ దగ్ధం చేసారు. వివిధ పీఎస్ లలో 43 కేసులలో పట్టుకున్న 565కేజీల గంజాయిని కోర్టు అనుమతితో నిర్వీర్యం చేసారు. వీటి విలువ సుమారు 1కోటి 41 లక్షల 25 వేల రూపాయలు. నిర్వీర్యం చేసిన గంజాయి లో నాగార్జున సాగర్ విజయపూరి పోలీస్ స్టేషన్ కి సంభవించిన 336కేజీల ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. .

# గిరిజన యూనివర్సిటీ పనులు వెంటనే ప్రారంభించాలి

## యూనివర్సిటీకి కేంద్రం బడ్జెట్ కెటాయించాలి యూనివర్సిటీకి స్థలాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ బృందం




ములుగు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు కెటాయించిన గిరిజన యూనివర్సిటీపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ స్థలాన్ని ఏఐఎస్ఎఫ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన గిరిజన యూనివర్సిటీ పనులు ఇప్పటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటి వరకూ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. తమ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే, ఉన్నత విద్యలో అవకాశాలు వస్తాయని, తమ బతుకులు బాగు పడతాయని ఆశించిన వారి ఆశలు అడియాశలు అయ్యాయని విమర్శించారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీకి గిరిజనుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని, లేదంటే సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొత్కు ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి.సాగర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ళ జోసెఫ్, గోలి లావణ్య , గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ నిర్వహణ నిబంధనలకు విరుద్ధం

## ప్లే గ్రౌండ్ లేకుండా స్కూల్ కి అనుమతులు ఎలా..? తక్షణమే చర్యలు తీసుకోవాలి డిమాండ్ పరకాల మండల విద్యా కార్యాలయంలో పిర్యాదు మారపెల్లి క్రాంతి కుమార్ బిఎస్ఎస్ ఫౌండర్



పరకాల, ఆగస్ట్ 14 (తీన్మార్ న్యూస్): బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ నిబంధనలు పాటించకుండా పాఠశాల నిర్వహణ ఎలా జరుగుతుంది అని ప్రశ్నిస్తూ పరకాల మండల విద్యా కార్యాలయంలో మారపెల్లి క్రాంతి కుమార్ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలకు పక్కా భవనం లేకుండా, మరియు పిల్లలకు చదువుతోపాటు శారీరక మానసిక ఉల్లాసం పెంపొందించుటలో మరియు విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించడానికి కనీసం గ్రౌండ్ కూడా లేకుండా, కనీస మౌలిక వసతులు లేకుండా ఈ పాఠశాల నిర్వహణ జరుగుతుందని ఫిర్యాదులో క్రాంతికుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా పరకాల నడిబొడ్డున చాలా సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పాఠశాలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు, ఎందుకు శాఖా పరమైన చర్యలు తీసుకోవడం లేదో అని అభిప్రాయపడుతూ ఈ పరిస్థితి పలు అనుమానాలకు తావుతీస్తోందని ఈ సందర్భంగా అన్నారు. కావున ఇప్పటికైనా క్రాంతికుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే మండల విద్యా అధికారి స్పందించి ఇట్టి పాఠశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, విచారణలో వెల్లడైన వాస్తవాలను బహిర్గతం చేయాల్సిందిగా కోరుతూ, అదేవిధంగా విద్యా చట్టంలో పొందుపరిచబడిన నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందజేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు మారపల్లి విజయ్, సుధాకర్ లు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆల్ ఫోర్స్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## అనుమతి ఒకచోట తరగతులు మరోచోట




హన్మకొండ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు పాటించకుండా ఒకే గుర్తింపుతో బ్రాంచ్ లను నడిపిస్తున్న ఆల్ ఫోర్స్ ప్రైవేటు జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీ పై వేసవి నుంచి ఫిర్యాదు చేస్తున్న డిఐఈఓ పట్టించుకోకుండా, వారికి వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారని అందుకే రెచ్చిపోతున్నారని, వేసవిలో తరగతులు నిర్వహిస్తుంటే కనీసం పర్యవేక్షణ చేయలేదని, ప్రస్తుతం దాని గుర్తింపు భీమారం బొడ్రాయి దగ్గర అయితే అక్కడ కనీసం కాలేజి బోర్డు కూడా లేదని, మరొకచోట తరగతులు నిర్వహిస్తున్నారు, ఎలాంటి గుర్తింపు లేకుండానే కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీలో అకాడమీ పేరుతో ఇంటర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం నుంచి కో ఎడ్యుకేషన్ కోసం అనుమతి తీసుకొని విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా తరగతులు నిర్వహించడం, హాస్టల్స్ కు అనుమతులు లేకున్నా హాస్టల్స్ నడిపించడం, స్టడీ మెటీరియల్ కాలేజీలోనే అమ్ముతూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు, విద్యా పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న, ప్రభుత్వం మాత్రమే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యను వ్యాపారం చేస్తూ ప్రభుత్వ అనుమతి ఉంది మరోచోట తరగతులు నిర్వహిస్తున్న ఆల్ ఫోర్స్ కాలేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎన్హెచ్ఆర్సీ కమిటీ మండల కమిటీ అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం

## ఉత్తర్వులను అందించిన రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం భద్రయ్య



గోవిందరావుపేట (ములుగు జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గోవిందరావుపేట మండల కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమకారులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు. ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులను అందించినట్లు ఎన్నికల కన్వీనర్ కోడిపాక రవి తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా నియమితులైన సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, బొచ్చు రాజేందర్, జిల్లా ఎన్నికల కన్వీనర్ కొడిపాక రవి, జిల్లా నాయకురాలు గోపు స్వరాజ్యలక్ష్మి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు నిస్వార్ధంగా, నిజాయితీగా సేవ చేస్తానని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. త్వరలో పూర్తి మండల కమిటీతో పాటు గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామ కమిటీల నియామకం పూర్తి చేస్తానని అన్నారు. గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు, పలు కుల,ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తికి నివారణ చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన జీవనం కల్పించాలి
- విద్యార్థులకు అందించే ఆహారం, త్రాగునీరు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- స్వచ్ఛదనం- పచ్చదనం స్ఫూర్తి క్షేత్రస్థాయిలో కొనసాగించాలి



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): వసతి గృహాల స్థితి గతులు, సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వసతి గృహాల స్థితిగతులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ అమలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక శ్రద్ధ చూపించాలని, గ్రామాలలో పట్టణాలలో చెత్త ఎక్కడ పేరుకు పోకుండా చూడాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైరల్ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అదే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో పెట్టాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో పారిశుధ్య మెరుగ్గు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు వసతి గృహాల సందర్శించి విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలు ఉండెలా చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని సీఎస్ సూచించారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తగిన పర్యవేక్షణ ఉంచాలని అన్నారు.




ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం అమలు చేశామని, ఈ స్ఫూర్తి క్షేత్రస్థాయిలో నిరంతరం కొనసాగేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నర్మదా, డిపిఓ హరిప్రసాద్, డీఈవో రామారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

## ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని ఆదేశాలు






మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సీజనల్ వ్యాధులు ఫీవర్ సర్వేల పై తీసుకుం టున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ , తదితర వైరల్ ఫీవర్స్ ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఏం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. నార్మల్ డెలివరీలను ప్రోత్సహించా లని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ఆదేశించారు. ఆస్పత్రిలోని సిబ్బంది వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ల్యాబ్, మెడిసిన్ స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ఆయన వెంట హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ప్రపంచంలో అంత్యంత విలువైనది విద్య మాత్రమే

## నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వస్తున్న దాతలకు అభినందనలు

- పాఠశాలలో దుస్తుల పంపిణిలో ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ధనవంతులైన చదువుకున్న జ్ఞానీ ముందు చిన్నవారే,చదువుతో అన్ని రంగాల్లో రాణిచాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ బాసీత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు పింగిలి రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువులు (పీటి డ్రెస్ లు ) పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దుస్తువులు పంపిణి చేశారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మొదటగా విద్యార్థులు తమ కరతాల ధ్వనుల నడుమ అపూర్వ స్వాగతం పలికారు, పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చదువు పై శ్రద్ధ వహించాలని, ప్రధానంగా 10వ తరగతి అనంతరం విద్యార్థి జీవిత మలుపుకు కీలకంగా ఉండే తరుణం కాబట్టి విద్యార్థుల భవిష్యత్ పై తల్లితండ్రులు కన్నా ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఉంటుందని విద్యార్థుల అభ్యున్నతికి కీలక భూమిక పోషించాలని కోరారు. జీవితంలో ఎన్ని అవంతరాలు ఉన్న చదువు పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా దాతల రూపంలో కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైనహా విషయం అని అన్నారు. గతంలో కూడా పాఠశాల అభివృద్ధి కొరకు క్రెడాయి అసోసియేషన్ వారు పలు నిర్మాణాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. పాఠశాల మౌళిక వసతులు, అభివృద్ధికి కావాల్సిన నిధులు కల్పిస్తానని, తక్షణ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే నిధుల నుంచి 3లక్షలు నిధులు మాజూరు చేస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరచింతలో జాతీయ జెండాలు పంపిణీ

## అమరచింత పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో



అమరచింత, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హర్ ఘర్ స్థిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను తమ ఇళ్లపై ఎగరవేయాలని ప్రతి ఒక్క పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మేరువరాజు, గొల్ల శ్రీనివాస్, బీజేపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రాకేశ్ శెట్టి, అనిల్, సిద్దు, భీమ్సేన్, భరత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "రియల్" రాబందులకు రైతుబంధు రుణమాఫీ పైసల్

**ప్రభుత్వ సొమ్మును దర్జాగా నొక్కేస్తున్న మాయగాళ్ళు**

**వ్యవసాయం పేరుతో ప్రభుత్వానికి కుచ్చుటోపీ**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగన్న, మార్కెట్ చైర్మన్ ప్రశాంత్**



దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): వ్యవసాయం చేయకున్నా చేస్తున్న ట్లు చెప్పి రైతు బంధు బ్యాంకు నుంచి రైతు రుణమాఫీ డబ్బులను దర్జాగా మాజీ ప్రజా ప్రతినిధి జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ ప్రభుత్వ ఆదాయానికి కుచ్చుటోపి పెట్టి గండి కొట్టి దిగ మింగేశాడని,రాజుల సొమ్ము రాళ్ల పాలైనట్లు ప్రభుత్వ సొమ్మును రాబందులు కాజేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగన్న, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ ఆరోపణలు చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రతి రైతుకు ఎకరాకు రూ.5 వేలు చొప్పున రెండు పంటలకు ఏడాదిలో రూ.10 వేలు అందజేస్తే తప్పుడు పత్రాలను సృష్టించి దర్జాగా కాజేస్తున్న కేటు మాయగాళ్లు మాయల పకీర్ మాజీ ప్రజా ప్రతినిధి జెడ్పిటిసి కృష్ణయ్య బాగోతం చిత్రాలు విచిత్రాలు ఉన్నాయని కోరారు. మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో తనకున్న వ్యవసాయ భూమిని గ్రామాల్లో ఉన్న వారికి విక్రయించాడని ఆ భూమిని ప్లాట్లు చేయగా సర్వే నెంబర్లు 311/ఏ, 312/ఏఏ నుంచి 9.14 ఎకరాల భూమి ద్వారా గత 10 ఏళ్లుగా రైతు రుణమాఫీ పైసలు రెండు కలిపి 20 లక్షల వరకు రెవెన్యూ వ్యవసాయ అధికారుల అండదండలతో వారికి నెల నెల మామూలు ఇస్తూ గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని రైతుబంధు రుణమాఫీ తన సొంత బ్యాంకు ఖాతాలోకి మళ్లించుకున్నాడని ఆరోపించారు. ప్రతి ఎకరాకు బ్యాంకు ద్వారా ప్రతి ఏటా రుణం(లోన్) తీసుకుంటూన్నా ఈ దొరబాబు వ్యవసాయం చేయకున్నా చేస్తున్న ట్లు చెప్పి రైతు బంధు రైతు రుణమాఫీ డబ్బులను దర్జాగా దిగ మింగేస్తున్నాడని ఆరోపణలు చేశారు. ప్రభుత్వ నిధులు గోల్ మాల్ చేసి,పెద్ద ఎత్తున మూడు వైపులా ప్రభుత్వ సొమ్మును ఆరగిస్తున్నాడని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో కొందరు రాజకీయ ప్రముఖులు చేస్తున్న చీకటి వ్యాపారంతో రైతుబంధు రైతు రుణమాఫీ పథకం నిర్వీర్యం అవుతూనే ఉందని కోరారు. జిల్లా కలెక్టర్ దిష్టికి తీసుకు వెళ్తామని,ఎంక్వైరీ చేపించి నిజా నిజాలను గత ప్రభుత్వంలోని అవినీతి అధికారులపై మాజీ ప్రతినిధి జెడ్పిటిసి పై క్రిమినల్స్ సివిల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం,రాజిరెడ్డి,గొల్ల శీను, శేఖర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు విజయ్ శీను శ్రీధర్ రెడ్డి, మహాదేవ గౌడ్, మణి వర్ధన్ రెడ్డి, జగదీష్, శ్రవణ్, మన్నెంకొండ,శాంతన్న,రాములు, శేషన్న తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**స్కూల్ కి పూర్వ విద్యార్థులు మైక్ సెట్ డొనేట్**



ఆత్మకూర్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 1981 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మైక్ సెట్ ను అందజేశారు. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో పూర్వ విద్యార్థుల డొనేట్ 1981-1982 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్కూల్లో మేము అందరం కలిసి చదువుకున్నాం మా స్కూల్లో మరువలేకపోతున్నాం మా స్కూల్లో ఎప్పుడైనా ఏమి కావాలన్నా మా టెన్త్ క్లాస్ బ్యాచ్ తప్పనిసరిగా మా మేము చదివిన మా స్కూల్ కి ఏదైనా సరే సహాయం అందిస్తాం ఇప్పుడు మేమందరము కలిసి మైక్ సెట్ డొనేట్ చేయడం జరిగింది. ఇకముందు ఏమైనా అవసరం ఉన్నా మేము ఖచ్చితంగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ కీ కచ్చితంగా మా నుంచి ఎలాంటి శివాలయం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.పూర్వ విద్యార్థులు మైకు అందజేయడం పట్ల పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కృష్ణ పూర్వ విద్యార్థులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇది మరింత మందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఇందులో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సంతోష్ విజయ్ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్ రాస్తారోకో

**బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన అరాచకాలను నిరసిస్తూ**





మక్తల్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని ఉట్కూర్ మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన అరాచకాలను నిరసిస్తూ హిందూ సంఘాలు బుధవారం రోజు బంద్ నిర్వహిన్నారు. ఉట్కూర్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చాయి. అంతకుముందు మండల కేంద్రంలో ఉన్న హిందూ బంధువులు, యువకులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.స్థానిక చౌరస్తా కూడలిలో కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా హిందూ వాహిని ఆధ్వర్యంలో బందు విజయవంతం





ఆత్మకూరు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): బంగ్లాదేశ్ లో హిందువులపై గత వారం పది రోజులుగా జరుగుతున్న హత్యలు, మానభంగాలు, హింసకాండకు నిరసనగా బుధవారం రోజు ఆత్మకూర్ హిందూ వాహిని మున్సిపాలిటీ బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా వర్తక వ్యాపార సంఘాలు, టిఫిన్ సెంటర్లు, హెరీటల్స్, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించాయి. ఈ సందర్భంగా జిల్లా సంపార్క్ ప్రముఖ అశోక్ నంద మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మైనార్టీలుగా ఉన్నటువంటి హిందువులకు అక్కడి ప్రధాని షేక్ హసీనా రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి నిరసనగా ముస్లిం విద్యార్థులు, నిరసనకారులు, జమాతే ఇ ఇస్లామీ మొదలగు ఉగ్రవాద సంస్థల తో కలిసి హిందువుల ఇళ్ల పైన దాడికి తెగబడ్డాయి అన్నారు. ఇంతటితో ఆగకుండా హిందువులు అయినటువంటి చిన్నపిల్లలు, ముసలి వాళ్ళు, అని తేడా లేకుండా హింసించి సజీవ దహనం చేశారన్నారు. హిందూ మహిళల పైన అత్యాచారాలు చేసి హింసించారన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలి అంటే హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈరోజు బందుకు సహకరించిన వర్తక వ్యాపార సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆత్మకూరు మండల హిందూ వాహిని తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.వనపర్తి జిల్లా సంపరాక్ ప్రాముక్ అశోక్ నంద, హిందూ వాహిని పట్టణ అధ్యక్షుడు మాసాన్న ,ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ ,అనిల్ గౌడ్,తంబలి విజయ్, కొండాపురం రాము,నరసింహ రెడ్డి,ఆంజనేయులు ,విష్ణువర్ధన్ రెడ్డి,సురేష్ ,రాజు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నేను చేసిన పనులే నా ఫ్లెక్సీ..

**- క్రెడిట్ కోసం పాకులాడే వ్యక్తిని కాదు**

**- 'సీతారామ' కోసం ఎంతో చేశా..**

**- 15న మీరూ రండి.. నెత్తిన నీళ్లు చల్లిస్తా..**

**- 'సీతారామ'పై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల ఖండన**




ఖమ్మం: "గోదావరి జలాల కోసం పట్టుబట్టి దుమ్ముగూడెం ప్రాజెక్టును ప్రతిపాదించా.. నా ప్రతిపాదన మేరకే నాటి ప్రభుత్వాలు అనుకూలంగా స్పందించాయి. నాడు ఇదే ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేశాను. సరిగ్గా అదే సమయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోవడంతో ఈ ప్రాజెక్టులు కుంటుబడ్డాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్లివ్వడమే నా లక్ష్యం.. కీర్తి ప్రతిష్టల కోసం ఆరాట పడే వ్యక్తిని కాదు.. ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటా.. నేను చేసే పనులే నా ఫ్లెక్సీ" అని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో భావోద్వేగంగా స్పందించారు. రైతుల కోసమే తాను పనిచేస్తా తప్ప.. స్వార్థ రాజకీయాల కోసం కాదన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరా- రాజీవ్‌సాగర్‌గా విభజించి పనులు చేపట్టారన్నారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ప్రాజెక్టుల కోసమే వెంపర్లాడానని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో క్రెడిట్ కోసం ప్రయత్నిస్తున్నానని మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. తాను క్రెడిట్ కోసం తాపత్రయ పడే వ్యక్తిని కాదన్నారు. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ పిలుపు మేరకే తాను కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. ఆయనకు కూడా సీతారామ ప్రాజెక్టు తన 'కల'గా చెప్పానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టి తాను జిల్లాకు రాగానే నీటిపారుదల శాఖ అధికారులను పిలిచి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించానన్నారు. ఆర్నెళ్లలో పనులు పరుగులు పెట్టాయన్నారు. మూడు మోటార్ల ద్వారా గోదావరి జలాలు జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పనులు చేయకుండా నేడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు ఎలా జరుగుతున్నాయో మంత్రులను తీసుకెళ్లి చూపిస్తే విపక్ష నేతల కడుపు మండుతోందని విమర్శించారు. ఈనెల 15న మీరూ రండి.. మీనెత్తి మీద నీళ్లు చల్లిస్తానని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేయాలి, యాతాలకుంట టన్నెల్ పూర్తయితేనే సత్తుపల్లికి నీళ్లు వస్తాయన్నారు. కేవలం 8 కిమీ కెనాల్ తవ్వితే వైరా రిజర్వాయర్‌లోకి నీళ్లు చేరుతాయని మంత్రులకు వివరించానన్నారు. ఏన్కూరు లిఫ్ట్ కెనాల్‌కు సంబంధిత మంత్రితో పాటు ముఖ్యమంత్రిని ఒప్పించానని చెప్పారు. టన్నెల్స్ పూర్తయ్యేదాక ఉంటే మోటార్లు దెబ్బతింటాయని ఇరిగేషన్ నిపుణులు చెప్పడంతో కృష్ణా ఆయకట్టు, వైరా రిజర్వాయర్, లంకాసాగర్‌ను స్థిరీకరించుకుంటూ మధ్యలో ఉన్న డిస్ట్రిబ్యూటరీల తవ్వకం చేపట్టాలని సూచించానన్నారు. డిస్టిబ్యూటరీ పాయింట్లు అన్నీ నిర్మిస్తే పినపాకలో 32వేలు, సింగభూపాలెంలో నిర్మిస్తే 35వేల ఎకరాలు, మూకమామిడికి నీళ్లిస్తే మరో 15వేలు, కమలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే టన్నెల్స్ పూర్తయ్యేలోపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇవ్వొచ్చునన్నారు. అలాగే నాగార్జున సాగర్ ఆయకట్టు 1.20 లక్షల ఎకరాలకు నీళ్లందుతాయని తెలిపారు. తనకు ఈ ప్రాజెక్టుల కింద ఎక్కడా ఒక ఎకరం భూమి కూడా లేదన్నారు. వైఎస్ఆర్, చంద్రబాబు పూర్తి చేసిన రోడ్లను మీరు ప్రారంభించలేదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న వాళ్ల బాధ్యత ఇది అన్నారు. ప్రజాస్వామ్యంలో మీది మాది అని ఉండదు.. అంతా ప్రజలదే అని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా పనిచేసే నాయకున్ని అభిమానించే తత్వం తనదన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**- పర్యావరణాన్ని కాపాడుదాం**

**- మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): అన్నమనేని మేఘాన్ష్ రావు జ్ఞాపకార్థం హంటర్ రోడ్ లోని ఏకశిలా వృద్ధాశ్రమంలో అభిషేక్ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్తువుల పంపిణీ చేశారు అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేఘాన్ష్ రావు, అభిషేక్ ప్రతీ సంవత్సరం వందల సంఖ్యలో మొక్కలు నాటేవారని అన్నారు. పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులను పూర్తి వాడొద్దని పిలుపునిచ్చారు. సమాజానికి ప్లాస్టిక్ పెను సవాలుగా మారనుందని, కలిసి కట్టుగా ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. కార్యక్రమంలో పులి రజినీకాంత్, కార్పొరేటర్ సోదా కిరణ్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్ రావు, ముర్తజా, బుద్దె వెంకన్న, రఘు, ప్రణయ్, రాకేష్ యాదవ్, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటిపై జెండా ఎగరాలే

**జాతీయ సమైక్యతను చాటాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



మక్తల్, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ఇంటింటి పై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలి. భారత జాతి సమైక్యతను చాటాలని మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బీజేపీ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు బుధవారం రోజు హైదరాబాదులోని తన సొంత ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశారు. దేశం మీదకు దేశం యుద్ధం బంగ్లాదేశ్ వంటి పలు దేశాల్లో గందరగోళ పరిస్థితుల నేపధ్యంలో భారతీయులు గర్వపడాలన్నారు. ప్రధాని మోదీ పాలనలో ఈ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నామని చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి పౌరుడు భరత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు.

# ములుగు జిల్లాలో దారుణం..

**అత్త మామలపై అల్లుడి దాడి..**

ములుగు: ములుగు జిల్లా మంగపేట మండలంలో దారుణం జరిగింది. ములుగు జిల్లా మంగపేట మండలంలో నీలాద్రిపేటలో కూతురు కాపురానికి రానివడం లేదని నెపం తో అత్త మామపై అల్లుడు మల్లేశ్ కర్రతో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన గొర్రె నర్సయ్య (60)ను హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన మృతుడి భార్యను ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిమిత్తం తరలించారు. తరువాత మెరుగైనవైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. పోలీసులు వెంటనే స్పందించి మల్లేశ్ ను చేసారు. నర్సయ్య మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేసి కి బంధువులకు అప్పగించారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుదాం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**

**ముఖ్య అతిధిగా రానున్న యువనేత ధనసరి సూర్య**



మంగపేట, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ఆగస్టు 15 న రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంగపేట మండల కేంద్రంలోని దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఉదయం 08.30 గంటలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మొక్కలు నాటి వాటిని పెంపొందిచే విధంగా స్వచ్ఛధనం – పచ్చధనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున మండలం లోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు హాజరు కావాలని అని కోరారులి

# దసరా తర్వాత మహిళలకు గుడ్ న్యూస్

వరంగల్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ మీదున్నారు. ఆయన వరసగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ఉన్నారు. ఆరు గ్యారంటీలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వరసగా వాటిని అమలు చేస్తూ వెళుతుంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశారు. ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందచేస్తున్నారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును అమలు చేస్తున్నారు. అయితే తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికే ఈ పథకాన్ని అందచేస్తున్నారు. తాజాగా రైతు రుణమాఫీని రెండు లక్షల రూపాయల వరకూ మాఫీ చేసి అమలు చేశారు. ఆగస్టు 15వ తేదీతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తారు.. ఇప్పటికే అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటి పోతుండటంతో రేవంత్ రెడ్డి మిగిలిన హామీల్లో ఒక్కొక్కదానిని అమలు చేయాలని నిర్ణయించారని తెలిసింది. అందులో ముఖ్యమైనది మహిళలకు ప్రతి నెల రెండు వేల రూపాయల సాయం ప్రకటిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద ఇది ఒక్కటే మిగిలి ఉంది. ఇందుకు అర్హులైన మహిళల జాబితాలను సిద్ధం చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి ఆదేశాలను జారీ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు అధికారులు ఎంత మంది మహిళలకు నెలకు రెండు వేల రూపాయలు ఇవ్వాలి? ఖజానా పై ఎంత భారం పడుతుందన్న లెక్కలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. రేషన్ కార్డుల జారీ తర్వాత... మరోవైపు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతుంది. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని




నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తులు చేస్తుంది. అది పూర్తయిన వెంటనే తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో మహిళలందరికీ నెలకు రెండు వేల రూపాయలు ఇచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారట. అయితే ఇది వరకే వేరే రకమైన పింఛను తీసుకుంటున్న వారికి ఈస్కీమ్ వర్తించదు. ఎటువంటి పింఛను తీసుకోకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు నెలకు రెండు వేల రూపాయలు ఇచ్చే పథకానికి ప్రియాంక గాంధీ చేత చేయించాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల లో అధికారుల సోదాలు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ హాస్టళ్లలోఈరోజు ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్‌లోని బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో మంగళ వారం తెల్లవారుజాము నుంచి అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

హాస్టళ్లలో ఆహారం సహా సౌకర్యాలు తదితర విష యాలపై ఆకస్మిక సోదాలు చేస్తున్నారు. ఇక నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో మంగళవారం తెల్లవారు జాము నుంచి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వసతి గృహంలో విద్యా ర్థులకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాల తీరును పరిశీలిస్తున్నారు. కొంత కాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్న ఫిర్యాదుల మీద దాడులు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో కుళ్లిన పదార్థా లతో ఆహారం వండుతున్నా రని ఆరోపణలు వస్తున్నా యి. అదేవిధంగా గతకొన్ని రోజులుగా వసతి గృహాల్లోని విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లోని బాలుర గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి తీవ్ర కడుపునొప్పితో చనిపోయి న విషయం కూడా తెలి సిందే. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ప్రభుత్వ హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# నూతన ఇసుక రీచ్ అప్రోచ్ రొడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి (సుల్తానాబాద్): సుల్తానాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, నూతన ఇసుక రీచ్, తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని నీరుకుల్లా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. గట్టేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పర్యటన సందర్భంగా అవెన్యూ ప్లాంటేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. నీరుకుల, గట్టెపల్లి గ్రామాలలో నూతన రోడ్లకు ఇరువైపులా ఎత్తైన మొక్కలతో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల, గట్టెపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు



చేయబోయే ఇసుక రీచ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇసుక రీచ్ లకు అవసరమైన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పెండింగ్ జరిగిన దరఖాస్తుల వివరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సచిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభకు పెరుగుతున్న ఆశవహులు

హైదరాబాద్: తెలంగాణలో రాజ్యసభ ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీకి రాజ్యసభ స్థానం దక్కుతుంది. బలాబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్ కే రాజ్యసభ పదవి దక్కుతుంది. కె.కేశవరావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరడంతో ఈ ఎన్నిక జరుగుతుంది. కేకే రాజ్యసభ పదవికి కూడా రాజీనామా చేశారు. దీంతో ఈ పోస్టుకు ఎన్నిక జరుగుతుంది. పదేళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆశావహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. రాజ్యసభ స్థానం దక్కించుకోవడానికి అనేక మంది పోటీ పడుతున్నారు. సీనియర్ నేతల నుంచి గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వాళ్లంతా ఈ పోస్టుకోసం ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు కొదవలేదు. పార్టీని నమ్ముకుని పదేళ్ల నుంచి ఉన్న వారు అనేక మంది ఉన్నారు. పార్టీ జెండాను వదలకుండా అధికారంలోకి వచ్చినా, రాకపోయినా పార్టీని బలోపేతం చేయడం కోసం చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు వాళ్లంతా పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. కొందరు 2023 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయిన నేతలు కూడా తమకు రాజ్యసభ స్థానం ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారని తెలిసింది. తాము ఇన్నేళ్లు పడిన కష్టానికి తమకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. హైకమాండ్ ఇంకా దీనిపై వారికి ఎలాంటి హామీ ఇవ్వలేదు.. అయితే సీనియర్ నేత వి. హనుమంతరావు ఈ పోస్టుపై బాగా ఆశలు పెట్టుకున్నారు. అలాగే గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కని అద్దంకి దయాకర్ సయితం తనకు పదవి వస్తుందని ఆశతో ఉన్నారు. వీరితో పాటుగత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన మధు యాష్కీ వంటి వారు కూడా తమకున్న పలుకుబడితో ఢిల్లీలో పార్టీ పెద్దలను కలసి తమకు రాజ్యసభ స్థానం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిసింది. వీరితో పాటు మరికొందరు సీనియర్ నేతలు కూడా ఇప్పటికే ఢిల్లీ బాట పట్టారు. కొందరు నేతలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలసి తమ పేరును హైకమాండ్ కు పంపాలంటూ వినతులను అందచేస్తున్నారు. కానీ హైకమాండ్ ఆలోచన వేరే విధంగా ఉందన్న ప్రచారం జరుగుతుంది. సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ పేరును హైకమాండ్ పరిశీలిస్తున్నట్లు ఢిల్లీ లెవెల్లో ప్రచారం జరుగుతుంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పోటీ పడుతుండటంతో మధ్యేమార్గంగా అభిషేక్ మను సింఘ్వి కి ఆ స్థానం కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాగా, అందులో ఒకటి రేణుకా చౌదరి, మరొకటి అనిల్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. ఇప్పుడు ఈ రాజ్యసభ స్థానాన్ని పార్టీ సీనియర్ నేతకు ఇవ్వాలన్న నిర్ణయానికి రావడంతో నేతల్లో ఆశలు వమ్ము అయ్యాయి. ఈ పోస్టు కూడా పోయినట్లేనా? అన్న నిరాశలో కొందరు నేతలున్నా

# హైకోర్టుకు చేరిన 'స్థానికత' వివాదం

హైదరాబాద్: తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకాగా.. నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. హైకోర్టుకు చేరిన మెడికల్ సీట్ల 'స్థానిక' వివాదం.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్-3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించినసంగతి తెలిసిందే. మొత్తం 49,143 మందిర్యాంకులను ప్రకటించింది.

# లంచం తీసుకుంటూ దొరికిన జేసీ

హైదరాబాద్: ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉన్న భూమిని తొలగించేందుకు లంచం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లాకు చెందిన జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతోపాటు కలెక్టరేట్‌లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ రెడ్డి కూడా అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఓ వ్యక్తికి చెందిన భూమి నిషేధితజాబితాలో ఉంది. దాన్ని నార్మలైజ్ చేసి నిషేధిత జాబితా నుంచి తప్పించేలా ధరణి పోర్టల్‌లో మార్పులకు రిక్వస్ట్ పెట్టుకున్నారు. ఈ పని చేసేందుకు ఆయన డబ్బులు డిమాండ్ చేశారు. లంచం డిమాండ్ చేస్తున్న విషయాన్ని బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. అధికారులు వల పన్ని 8 లక్షలు బాధితుడి నుంచి భూపాల్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు. తన వద్ద పని చేసే సీనియర్ అసిస్టెంట్ ద్వారానే ఈ తతంగం నడిపించారు. ఇలా డబ్బులు చేతులు మారుతుండగానే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇద్దర్నీ అరెస్టు చేశారు. ఈ కేసుతో భూపాల్ రెడ్డి నివాసంలో కూడా అధికారులు తనిఖీలు చేశారు. నాగోల్‌లో ఉన్న ఆయన ఇంటిలో సోదాలు చేసి 16 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు కీలక పత్రాలు కూడా సీజ్ చేశారు. లంచం తీసుకోవడం తప్పని ఏదోలా తప్పించుకుంటామంటే మాత్రం కుదరదని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. రెండు రోజుల నుంచి తీవ్రంగా శ్రమించి ఇద్దర్నీ పట్టుకున్నారని సిబ్బందిని అభినందించారు. జక్కిడి ముత్యంరెడ్డి అనే రైతు ధరణి వెబ్‌సైట్‌లో ప్రొహిబిటెడ్ భూముల జాబితా నుంచి 14 గుంటల భూమిని తొలగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి



దరఖాస్తు చేసుకున్నాడు. ఈ పని పూర్తి చేసేందుకు రూ. 8 లక్షలు ఇవ్వాల్సిందిగా జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి డిమాడ్ చేశాడు. ఈ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డికి పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ ప్రాంతంలో ఇవ్వాలని సూచించాడు. దీంతో బాధితుడి కారులో డబ్బులు తీసుకుంటుండగా మదన్ మోహన్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

జాయింట్ కలెక్టర్ సూచనల మేరకే తాను ఈ డబ్బులు తీసుకుంటున్నట్లు ఏసీబీకి సీనియర్ అసిస్టెంట్ చెప్పారు. అయితే ఇదంతా జరుగుతున్న సమయంలోనే ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్‌కు సీనియర్ అసిస్టెంట్ ఫోన్ చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు భూపాల్ రెడ్డితోపాటు, సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్‌ను అరెస్ట్ చేశారు.

# నిద్రలేచింది మొదలు.. పనిలో నిమగ్నమవ్వాలి.!

## ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం: వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది..?
ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి
వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి..

గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి. ఖమ్మం రూరల్ నిద్రలేచింది మొదలు. పనిలో నిమ్నగమవ్వాలి. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి. అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు. స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి. మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు. వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు. శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ. ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు



నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మిటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రజలను వేధిస్తే. టార్గెట్ చేస్తా.**

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని. పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ. రైతు రుణమాఫీ ఎంతమందికి అందిందిఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొం దించాలన్నారు.

# నిరసన కారులను పొగిడేసిన యూనస్

ఢాకా: బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్ మరోసారి మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో రాక్షస పాలన అంతం అయ్యిందంటూ కామెంట్ చేశారు. అలాగే, షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం విడిచి పారిపోవడానికి కారణమైన నిరసనకారులు, విద్యార్థులను ముహమ్మద్ యూనస్ అభినందించారు. విద్యార్థులతో సమావేశమైన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల నేతృత్వంలోని విప్లవం మొత్తం ప్రభుత్వాన్ని కూల్చివేసిందన్నారు. విద్యార్థులను గౌరవిస్తాను, ఆరాధిస్తాను. వారు సాధించినది నిజంగా సాటిలేనిదని కొనియాడారు. తాత్కాలిక పరిపాలన బాధ్యతలు స్వీకరించమని కోరినందున, అంగీకరిస్తున్నానని ముహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. దేశంలో రాక్షస పాలన పోయిందని, ప్రతిపక్షాలు అన్ని ఏకమై నిరంకుశ పాలనకు ముగింపు పలికారన్నారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఏకంగా ప్రధానమంత్రి నివాసాన్నే ముట్టడించారు. షేక్ హసీనాను రాజీనామా చేసి, దేశం విడిచి వెళ్లాలంటూ విద్యార్థి నాయకులు అల్టిమేటం జారీ చేశారు. ఆ తర్వాత, బహిష్కరించిన ప్రధాన మంత్రి షేక్ హసీనాకు సన్నిహితంగా ఉన్న ఉన్నత స్థాయి అధికారుల చేత సైతం, ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ చేత రాజీనామాలు చేయించారు. ఈ నేపథ్యంలోనే చట్టబద్ధమైన పాలన సాగించేందుకు కృషి చేస్తానని యూనస్ తెలిపారు. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడమే తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. మరోవైపు సయ్యద్ రెఫాత్ అహ్మద్ పేరును నిరసనల విద్యార్థి నాయకులు ప్రతిపాదించడంతో బంగ్లాదేశ్ కొత్త ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇదిలా వుండగా, బంగ్లాదేశ్‌లో వారంరోజుల హింసలో విద్యార్థులు, పోలీసు అధికారులు సహా 300 మందికి పైగా చనిపోయారు. నోబెల్ బహుమతి గ్రహీత అయిన ముహమ్మద్ యూనస్ 2008లో హసీనాతో ఇబ్బందుల్లో పడ్డారు. ఆమె పరిపాలన అతనిపై అతని గ్రామీణ బ్యాంకుపై వరుస విచారణలు ప్రారంభించింది. అతని నోబెల్ బహుమతి, ఒక పుస్తకం నుండి రాయల్టీలతో సహా ప్రభుత్వ అనుమతి లేకుండా డబ్బు అందుకున్న ఆరోపణలపై 2013లో ఆయనపై విచారణ జరిగింది. అయితే యూనస్ ఈ ఆరోపణలను ఖండించారు. అతని అతిశీతలమైన సంబంధాల కారణంగా అతన్ని లక్ష్యంగా చేసుకున్నారని బంగ్లాదేశీలు భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో కొత్త సర్కార్ ఏర్పాటైనప్పటికి ఢాకాతో సహా పలు నగరాల్లో హిందువులు ఇళ్లపై దాడులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఆలయాలను కూడా అల్లరిమూకలు టార్గెట్ చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. హిందువులకు తగిన రక్షణ కల్పించాలని కేంద్రం మరోసారి బంగ్లా ప్రభుత్వాన్ని కోరింది. వైమానిక స్థావరం ఏర్పాటుకు సెయింటు మార్టిన్ ద్వీపాన్ని ఇవ్వన్నందుకే బంగ్లాదేశ్‌లో అమెరికా తన ప్రభుత్వాన్ని కూల్చిందని మాజీ ప్రధానిషేక్ హసీనా తీవ్రఆరోపణలు చేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ ఘనత

## కాంగ్రెస్, బీఆర్ఎస్ క్రెడిట్ వార్ షురూ !

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమయింది. ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. తర్వాత రేవంత్ రెడ్డి బహిరంగసభలో ప్రసంగించనున్నారు. 2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ చెబుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని మంత్రులు ప్రకటించారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందామని.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని స్పష్టం చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో అసమర్థత, వృథా ఖర్చులు ఉన్నాయని, రీడిజైనింగ్ ముసుగులో ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 2,400 కోట్ల నుంచి రూ. 18,000 కోట్లకు పెంచారని అంటున్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేస్తోందన్నారు. సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ కష్టానికి ప్రతిఫలమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సాధించిన విజయాలను మీవిగా చెప్పుకోవడానికి తాపత్రయం పడుతున్నారని మండిపడ్డారు. ఎనిమిది నెలల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మేం కృషి చేస్తుంటే ఇదే కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు... అప్పుడు బీఆర్ఎస్‌లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు మాట మార్చారున్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనత కాదని తుమ్మలను గుండెల మీద చేయి వేసుకోని చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ లేకుండా ఉంటే అంత గొప్పగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేది కాదని సీతారామ కేసీఆర్ కల.. ఇది ఆయన కృషి ఫలితం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం ప్రాజెక్టు పూర్తయిందని హరీష్ రావు లెక్కలు చూపించారు. పంపులు, మోటార్లు కూడా అప్పుడే పెట్టాం. సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగింది. ఇది అందరికీ తెలుసు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు ప్రజలను నమ్మించడం పొరపాటన్నారు. మీ పరిపాలనలో నిర్మించినప్పుడు మీ ఘనతగా చెప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఇతరుల ఘనతను తమ ఘనతగా చెప్పుకునే దరిద్రం నుంచి బయటకు రావాలని హరీశ్‌రావు సలహా ఇచ్చారు. మొత్తంగా పదిహేనో తేదీన రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు మరింత రాజకీయ దుమారం రేగడం ఖాయంగా కనిపిస్తోంది.

# భారీగా పెరగనున్న భూముల విలువ

హైదరాబాద్: తెలంగాణలో భూముల విలువ పెంపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. భూముల విలువ పెంపుపై ఈ నెలఖారులో ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17లోగా దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో భూముల విలువ పెంపు అమల్లోకి తేనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూముల ధరలు 50 నుంచి 100 శాతం, వ్యవసాయేతర భూముల విలువ 15 శాతం పెరగనున్నట్లు సమాచారం.ఏ భూముల విలువ ఎక్కడ, ఎంతమేర పెంచాలనే దానిపై ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటిపై ఈ నెలాఖరులో అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనుందని సమాచారం. ఆ తర్వాత భూముల విలువ పెంపుపై ప్రభుత్వంతుది నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. అలాగే పెంచిన భూముల విలువ అమలుపై ఈ నెల17లోగా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం. గతంలో నిర్ణయించిన మేర ఈ నెల 1వ తేదీ నుంచి పెంచిన భూముల ధరలు అమల్లోకి రావాల్సి ఉంది. కానీ ఇటీవల రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు బదిలీ చేయడంతో ఈ ప్రక్రియ వాయిదా పడింది. అలాగే బహిరంగ మార్కెట్ లో భూముల ధరలపై మరింతగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం భూముల విలువ పెంచనున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయిరాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వసతులు ఉన్న భూముల ధరలు ఎకరం రూ. 30-రూ. 40 లక్షల వరకు పలుకుతున్నాయి. సాగునీటి సదుపాయం లేని చోట్ల భూముల ధరలు ఎకరం రూ. 15 -రూ. 20 లక్షల వరకు ఉన్నాయి. అయితే ప్రభుత్వం లెక్కల ప్రకారం... వీటి విలువ మాత్రం రూ. 16 వేల నుంచి రూ. 2 లక్షల వరకు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ధరలు, బహిరంగ మార్కెట్ ధరల్లో భారీగా వ్యత్యాసం ఉంటుంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం భూముల విలువను పెంచేందుకు నిర్ణయించింది. హైవేలు, రోడ్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములు పలు చోట్ల ఎకరం రూ.కోటి వరకు పలుకుతుంది. దీంతో వ్యవసాయ భూముల విలువ భారీగా పెంచాలని ప్రభుత్వం భావిస్తుంది. అలాగే ప్లాట్ల విలువను 15 శాతం వరకు పెంచనున్నట్లు తెలుస్తోందిబీఆర్ఎస్ సర్కార్ 2021, 2022లో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను వరుసగా పెంచింది. గతంలో బహిరంగ మార్కెట్ లో ధరలను బట్టి 30 నుంచి 50 శాతం పెంచారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భూముల వాస్తవ, మార్కెట్ విలువల మధ్య భారీ తేడాలు లేకుండా చూడాలని, ఈ మేరకు భూముల విలువ పెంచాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంపై ఇప్పటికే కలెక్టర్ల కమిటీ మార్కెట్ విలువలను అధ్యయనం చేసి, భూముల విలువ ప్రతిపాదనలు రూపొందించింది. భూముల విలువ పెంపుపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ సైతం క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక రూపొందించింది. రాష్ట్రంలోని సరాసరిగా 30 నుంచి 40 శాతం మేర భూముల విలువ పెరిగే అవకాశం ఉందని సమాచారం.

# హైదరాబాద్ లో హైడ్రా... పిడుగులు

హైదరాబాద్: హైదరాబాద్‌లో వారం రోజులుగా అక్రమ నిర్మాణాలను విస్తృతంగా కూల్చివేస్తున్నారు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మిస్తున్న వాటిని..నాలాలుకబ్జా చేసిన వాటిని కూల్చివేస్తున్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ అధికారులే ఆ పని చేసేవారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను తీసుకు వచ్చారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ . హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలను కూల్చి వేయడం.. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు దీన్ని ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా ఆక్రమణలపై హైడ్రా అధికారులు విరుచుకుపడుతున్నారు. రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో చెరువును ఆక్రమించిన ప్లాట్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. వాటిని కూల్చి వేస్తున్నారు. గాజుల రామారం చింతలచెరువు బఫర్ జోన్‌లో 52అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ లేఅవుట్‌లోని పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా సిబ్బంది తొలగించారు. పార్కు స్థలంలో పాన్, కిరాణ దుకాణాలు, మరుగుదొడ్లు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి లో 18 ఎకరాల చెరువు లో కబ్జా కు గురైన 5 ఎకరాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేశారు. మజ్లిస్ ఎమ్మెల్యే అడ్డుకున్నా వదిలి పెట్టలేదు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయి. నగరంలోని చెరువుల సంరక్షణను హైడ్రా ప్రధానంగా తీసుకుంటోంది. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయి. జీహెచ్‌ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు హైడ్రా పవర్ ఫుల్‌గా ఉంటుంది. భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలోనూ ఈ విభాగం సేవలందిస్తుంది. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించారు.

హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూర్చనుంది. ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుంది. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే అని వివరించారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని హైడ్రా కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే 18005990099, 040?29560509, 040?29560596, 040?29565758, 040?29560593 నంబర్లకు కాల్ చేయవచ్చని హైడ్రా ప్రకటించింది. తనను వ్యక్తిగతంగా కూడా కలవవొచ్చని.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు.

# మళ్లీ తెరపైకి కోవర్టు పాలిటిక్స్..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయం మయా రంజుగా నడుస్తోంది. రోజుకో ఇష్యూపై నేతలు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా బీజేపీ నేతల తీరుపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ నేతలు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని మళ్లీ రచ్చ మొదలెట్టారు. తెలంగాణలో షాడో మంత్రుల పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు రెండు విలీన ప్రచారంతో ఉక్కబోత అనుభవిస్తున్నాయి?.. మాకు.. మాకూ ఏ సంబంధం లేదు నమ్మండి మహాప్రభో అంటూ చెప్పుకోవడానికి నానాపాట్లూ పడుతున్నాయి?. ఇంతకీ విలీన ప్రచారం ఎందుకు జరుగుతోంది?ఈ ప్రచారంలో వాస్తవమెంత? ఈ ప్రచారంతో మునిగేదెవరు?తేలేదెవరు?.?నిజం గడపదాటేలోపు? అబద్ధం ఊరంతా తిరిగొస్తుందంటా?. ఈ సామెత ఎవరు చెప్పారోగానీ? రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమట?. అంటూ సోషల్ మీడియాలో మొదలైన ప్రచారం అబద్ధమని చెప్పుకోడానికి ఇరుపార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారిని కోర్టుకు ఈడుస్తామని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంటే? అసలు అలాంటి ఊసేలేదంటూ బీజేపీ నేతలు మొత్తుకొంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారానికి మరింత మసాలా దట్టిస్తూ కాంగ్రెస్ నేతలు పండగ చేసుకుంటున్నారు. ఎవరు పుట్టించారో? ఎందుకు పుట్టించారో? ఏం ఆశిస్తున్నారో? కానీ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే ప్రచారం రెండు పార్టీలకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా రెండు పార్టీలూ చేతులు కలిపి ప్రభుత్వంపై పోరాడటానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. రాజకీయ వ్యూహాలు రచించడంలో అపర చాణుక్యుడిగా పేరు తెచ్చుకున్న మాజీ సీఎం కేసీఆర్‌కే ఇలాంటి సంకట స్థితి ఎదురుకావడం?. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి ఆయన ఎలా బయటపడతారనేది ఆసక్తి పుట్టిస్తోంది.వాస్తవానికి బీజేపీలో బీఆర్ఎస్ విలీనమన్న ప్రస్తావన రెండు పార్టీల నేతలు అసలు ఊహించలేక పోతున్నారు. నిజమో అబద్ధమో తేలకపోయినా.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో వెళ్లాలనే ప్రయత్నం బిఆర్ఎస్ చేసిందనే టాక్ నడిచింది. అదప్పుడు పట్టాలెక్కలేదు. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోవడంతో ఇక విలీన ప్రచారం జోరందుకుంది. ఆ దిశగా రెండు వైపుల నుంచి ఎలాంటి కదలిక లేకపోయినా, అసలు అలాంటి అవసరం ఇప్పుడు రెండు పార్టీలకూ ఏ మాత్రం లేకపోయినా?. ఈ ప్రచారానికి ప్రభుత్వ పెద్దలు ఎక్కువ ప్రాధాన్యమివ్వడం ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్, బీజేపీ మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారంతోనే రెండు పార్టీలూ నష్టపోయాయనే విశ్లేషణలు ఉన్నాయి. ఆ తర్వాత రెండు పార్టీలు పొత్తులు కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయనే ప్రచారంతో లోక్ సభ ఎన్నికల్లో కారుకు గండి పడింది. ఇక ఇప్పుడు ఆ రెండు పార్టీలూ కలిసిపోనున్నాయనే ప్రచారంతో బీజేపీ, బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయిబీఆర్ఎస్ నేత వివేకానంద. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల మధ్య బంధం రోజురోజుకూ బలపడుతోందన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్‌పైనా ఘాటుగా రియాక్ట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కోవర్టులా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు బండి సంజయ్ కేంద్ర మంత్రి కాదని.. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని వివేకానంద హాట్ కామెంట్స్ చేయడం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డి పైనా విమర్శలు గుప్పించారు వివేకానంద. బీజేపీ నేతలపై రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపిస్తున్నారన్నారు. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ స్నేహం వల్ల రాష్ట్రానికి ఉపయోగం లేకపోగా.. నష్టం ఎక్కువ జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు? చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు వివేకానంద. రేవంత్‌రెడ్డి బీజేపీతో ఫ్రెండ్‌షిప్‌ను పక్కనపెట్టి? పాలనపై దృష్టి పెట్టాలన్నారు.ఇటు మరో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి సైతం బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనన్నారు. కేటీఆర్‌ను జైలులో వేస్తామంటున్న బండి సంజయ్ అసలు కేంద్రమంత్రా, ముఖ్యమంత్రా?? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని.. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మధ్య ఓ అవగాహన ఉందన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పలుసార్లు ఇవే కామెంట్స్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముమ్మాటికి ఒకటేనంటూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎప్పటినుంచో ఫ్రెండ్స్ అని ఆ విషయం అందరికి తెలుసంటోంది. ఇటు బీజేపీ సైతం ఏం తగ్గట్లేదు. హే మాకు ఎవరిదో దోస్తీ లేదు అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే కలిసి పనిచేస్తున్నాయంటూ కౌంటర్ ఎటాక్‌కి దిగుతున్నారుః

# నెమలి కూరతో బుక్కైన యూ ట్యూబర్

కరీంనగర్: సంప్రదాయ వంటకాలపై వీడియోలు చేస్తూ యూట్యూబ్‌లో పెట్టే ఓ వ్యక్తి ఇప్పుడు జైలు పాలయ్యాడు. జాతీయ పక్షి నెమలి కూర పేరుతో వంటకాన్ని వండి యూట్యూబ్‌లో పెట్టడంతో సమస్యల్లో చిక్కుకున్నాడు. దాన్ని చూసిన పలువురు నెటిజన్లు పోలీసులకు, యూట్యూబ్‌కు ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకున్నారు. ఆయన్ని పోలీసులు అరెస్టు చేస్తే, ఆ వీడియోను యూట్యూబ్ వాళ్లు డిలీట్ చేశారు. సిరిసిల్లకు చెందిన ప్రణయ్‌కుమార్ అనే వ్యక్తి తన ఇంటి వద్దే సంప్రదాయపద్ధతిలో వంటలు చేస్తూ యూట్యూబ్‌లో పెడుతుంటారు. ఆయనకు 277ఐ సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. ఆయన చేసిన వీడియోలు బాగానే వైరల్ అవుతుంటాయి. కొత్త కొత్త వంటకాలు ట్రై చేయలన్న ఆలోచన ఇప్పుడు ఆయన్ని జైలు పాలు చేసింది. జాతీయ పక్షి నెమలి వంటకం పేరుతో ప్రణయ్ పెట్టిన వీడియో సమస్యలు తెచ్చి పెట్టింది. సంప్రదాయపద్ధతిలో నెమలి కూర ఎలా వండాలో చూడండి ఫ్రెండ్స్ అంటూ శనివారం ఓ వీడియోను ఆయన యూట్యూబ్ లో పెట్టారు. ట్రెడిషనల్ పీకాక్ కర్రీ రెసిపీ అన్న పేరుతో వీడియోను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు ప్రణయ్. దీన్ని గమనించిన జంతు ప్రేమికులు భగ్గుమన్నారు. ప్రణయ్ ఇలా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆయన్ని అరెస్టు చేశారు. యూట్యూబ్ గైడ్‌లైన్స్ ప్రకారం ఇది సరికాదని మరికొందరు యూట్యూబ్‌కు రిపోర్ట్ చేశారు. స్పందించిన యూట్యూబ్ ఆ వీడియోను తొలగించింది. నెమలి కూర పేరుతో వీడియో చేయక ముందే ప్రణయ్ చాలా నిషేధిత జంతువుల కూరలను కూడా వండి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ నెమలి ఇష్యూ వచ్చిన తర్వాత చూస్తే అలాంటివి చాలా గుర్తించారు నెటిజన్లు. అంతే వాటిని వెంటనే తొలిగించాలని యూట్యూబ్‌కు ఫిర్యాదు చేయడంతో వాటన్నింటినీ యూట్యూబ్ తొలగించింది. అలాంటి వాటిలో అడవి పంది మాంసం వంటకం కూడా ఉంది. వన్యప్రాణులను, జాతీయ పక్షులు, జంతువులను చంపడం నేరం. ప్రణయ్ మాత్రం వాటిని చంపడమే కాదు.. వాటి మాంసాన్ని ఎలా వండాలో చూపించే వీడియోలను కూడా అప్‌లోడ్ చేయడం ఇప్పుడు వివాదం మరింత ముదురు?తంది. జంతు ప్రేమికులు ఫిర్యాదు మేరకు ప్రణయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నెమలి కూర పేరు వండిన వంటకాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపించారు. రిపోర్ట్ వచ్చిన తర్వాత ఆయనపై చర్యలు తీసుకోనున్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.5 లక్షల పరిహారం, ఉద్యోగం..



జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థులు అనుమానాస్పద స్థితిలో మృతి కలకలం రేపుతోంది. రెండు వారాల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు కడుపు నొప్పి అంటూ విద్యార్థులు విలవిల్లాడుతూ ఆస్పత్రికి తరలించే లోపే చనిపోతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సందర్శించారు.

పాఠశాలలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యార్థులు చనిపోవడం కలిచివేసిందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చనిపోయిన చిన్నారుల కుటుంబానికి రూ. ఐదు లక్షల చొప్పున పరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని తెలిపారు. గత కొన్నేళ్లుగా పాఠశాలల పట్ల చూపిన నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు.

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ. 5000 కోట్లు పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయించినట్లు ఈ సందర్భంగా భట్టి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రతి హాస్టల్లో పారామెడికల్ స్టాఫ్ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు డైట్ చార్జీలు కూడా పెంచుతామని చెప్పారు. పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు.

ఆహారంతో పాటు విద్యార్థులకు మౌలిక వసతులు, బెడ్ షీట్లు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులతో భట్టి, పొన్నం మాట్లాడారు. తమ పిల్లలు ఎలా చనిపోయారో చెప్పాలని పేరెంట్స్ డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతోనే తమ పిల్లలు చనిపోయారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు విద్యార్థుల మృతి .. నలుగురు విద్యార్థుల అస్వస్థతకు సంబంధించిన సమగ్ర వివరాలను గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డిని డిప్యూటీ సీఎం, మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# భార్యకు ఘోరమైన శిక్ష.. బైకుకి కట్టి ఈడ్చుకెళ్లిన భర్త..



రాజస్థాన్‌లో దారుణం జరిగింది. భర్త భార్యకు ఘోరమైన శిక్ష విధించారు. నాగౌర్ జిల్లాలో ఓ ఒక వ్యక్తి తన భార్య కాళ్లను బైకు కట్టి ఈడ్చుకెళ్లిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె సహాయం కోసం కేకలు వేస్తున్న దృశ్యాలు కలిచివేస్తున్నాయి. నేలపై లాక్కెళ్లడంతో ఆమె శరీరానికి తీవ్రగాయాలయ్యాయి. బాధతో ఆమె ఏడుస్తున్న తీరు హృదయవిదారకరంగా ఉంది.

దాడికి సంబంధించిన 40 సెకన్ల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత నెలలో నేరం జరిగినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో భర్త ఒక్కడే కాకుండా ఒక మహిళ, మరో వ్యక్తి అతడికి సాయం చేసినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ వీడియో విషయానికి వస్తే ఆ వ్యక్తి ఎవరనేది స్పష్టం తెలియంలేదు.జైసల్మేర్‌లో తన సోదరి ఇంటికి వెళ్లాలనుకున్నందుకు సదరు భర్త, తన భార్యకు ఈ దారుణమైన శిక్ష విధించినట్లు తెలస్తోంది. ఇది వధువును 'కొనుగోలు' చేసిన ఘటన కావచ్చు. మరొక రాష్ట్రం నుంచి భార్యని కొనుగోలు చేసే ఆచారం జుంజును, నాగౌర్, పాలి జిల్లాలో జరుగుతుంటాయి. ఈ పద్ధతిలో కొనుగోలు చేయబడిన స్త్రీలు తన భర్త నుంచి, చాలా సందర్భాల్లో గ్రామాల్లో ఇతర పురుషుల నుంచి శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు గురవుతుంటారు. వారు పొలాల్లో, ఇంటి పనులను బలవంతంగా చేయాల్సి వస్తుంది. ఓ విధంగా చెప్పాలంటే వెట్టి చాకిరి చేయించుకుంటారు. దీంతో పాటు భర్తను సంతృప్తిపరిచే సేవలు చేస్తుంటారు. రెండు కోణాల్లో ఈ కేసుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఇందులో మానవ అక్రమ రవాణా కోణంలో కేసుని విచారిస్తున్నట్లు వారు వెల్లడించారు. మహిళను 10 నెలల క్రితం రూ. 2 లక్షలకు ప్రేమ్‌రామ్ మేఘ్‌వాల్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. నిరుద్యోగి, డ్రగ్స్‌కి బానిసైన వ్యక్తిగా అతడిని గుర్తించినట్లు తెలుస్తోంది. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని జైసల్మేర్‌లో ఉన్న మహిళని సంప్రదించారు. బాధితురాలు తన సోదరి వద్దకు వెళ్లాని కోరుకోవడంతోనే అతను ఆమెను ఇలా బైక్ వెనక కట్టి లాక్కెళ్లినట్లు తెలుస్తోంది.

# మద్యం మత్తులో ఎస్సై కార్ డ్రైవింగ్....

ఖమ్మం: మద్యం మత్తులో ఓ ఎస్సై కార్ డ్రైవింగ్ చేస్తూ అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన సంఘటన ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాద్ జిల్లా సీరోల్ మండలం ఎస్సైగా పనిచేస్తున్న విజయ్ కుమార్ రాత్రి స్నేహితులతో కలిసి మహబూబాబాద్ వైపు నుంచి ఖమ్మం వైపుకు వస్తున్నారు. మద్యం సేవించి కార్ డ్రైవింగ్ చేస్తున్న ఎస్సై మార్గమధ్యలోని ములకలపల్లి వద్ద ఓ ఆటో ను ఢీ కొట్టి ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం వద్ద కార్ అదుపుతప్పి పంట పొలంలోకి పల్టీ కొట్టింది ఈ ఘటనలో ఎస్సై నుదుటి భాగాన బలమైన గాయమైనట్లు తెలిసింది.కారులో ఉన్న తోటి స్నేహితులు సహాయంతో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటీ

హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈఏడాది మార్చి 15న అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తనయ ఐదు నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఆమె బెయిల్ కోసం అనేక కారణాలతో వేసిన పిటిషన్లను ఇటు రవూస్ అవెన్యూ కోర్టు.. అటు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించాయి. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వకూడదని వాదిస్తున్నాయి. దీంతో ఆమె ఇప్పటి వరకు చేసిన బెయిల్ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. తాజాగా ఆమె ఢిల్లీ మద్యం కేసులో ఈడీ, సీబీఐ దాఖలు చేసిన కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలంటూ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడంతో కల్వకుంట్ల కవిత కూడా తనకు బెయిల్ వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. కానీ సర్వోన్నత న్యాయస్థానంలో కూడా ఆమెకు నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిరాకరించింది. ఎమ్మెల్సీ కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారుఓ ప్రజాప్రతినిధిగా, మహిళ అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారు అంటూ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే బెయిల్ పొందిన మనీశ్ సిసోడియా, కేజ్రీవాల్ కేసులను ఉదహరించారు. అయితే, రోహత్గీ వాదనల సందర్భంగాం కేసు పెట్టిన ఈడీ, సీబీఐలకు తాము నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి స్పష్టంగా చేశారు. దీంతో కనీసం మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వండి అని కవిత లాయర్ రోహత్గీ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జస్టిస్ గవాయి నిరాకరించారు. వారి అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే వాదనలు వింటామని తెలిపారు. అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐలకు ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉంటే.. ఇప్పటికే కవిత రవుస్ అవెన్యూ కోర్టును, ఢిల్లీ హైకోర్టును పలుమార్లు బెయిల్ కోసం ఆశ్రయించారు. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వొద్దని వాదించాయి. ఈ స్కాంలో కవితే కీ పిన్ అని, ఆమె సాధారణ వ్యక్తి కాదని, బయటకు వస్తే సాక్షాలు తారుమారు చేస్తారని తెలిపాయి. ఇప్పటికే మద్యం పాలసీ కేసులో కవిత సాక్ష్యాలను ధ్వంసం చేయడంతోపాటు సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని విన్నవించాయి. మహిళ అనే కారణంగా బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, అత్యంత ప్రభావం చూపే వ్యక్తిగా కవితను దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. దర్యాప్తు సంస్థల వాదనలతో కోర్టులు ఏకీభవించాయి. దీంతో బెయిల్ పిటిషన్లను తిరస్కరించాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆమె ఢిల్లీలో తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు 5 నెలల నుంచి ఆమె జైల్లోనే ఉంటున్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఆమె చేయని ప్రయత్నాలు అంటూ లేదు. తాజాగా సోమవారం కూడా సుప్రీంకోర్టులో బెయిల్ కు సంబంధించి కవితకు మరోసారి చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం ఒప్పుకోలేదు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. " కవిత ఒక మహిళా ప్రజా ప్రతినిధి. ఎమ్మెల్సీగా ఉన్నారు. విచారణ పేరుతో ఆమెను ఇంకెంతకాలం జైల్లో ఉంచుతారు. ఇప్పటికే ఈ కేసులో మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. వారికి బెయిల్ మంజూరయింది. కవితకు కూడా బెయిల్ మంజూరు చేయాలని" రోహత్గీ వాదించారు.రోహత్గీ వాదనల సమయంలోనే ఈడీ, సీబీఐ లకు నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి పేర్కొనడం విశేషం. ఇదే క్రమంలో కనీసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత తరఫు లాయర్ రోహత్గీ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఇందుకు గవాయి ఒప్పుకోలేదు. వారు అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే.. వాదనలు వింటామని.. అప్పటివరకు ఆమెకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20 కి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. ఈలోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐ కి ఆదేశాలు జారీ చేసింది. ఇక కవిత ఇప్పటికే దిగువ న్యాయస్థానాలలో బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అయితే అందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు గట్టిగా కౌంటర్ ఇచ్చాయి.."కవిత సామాన్యమైన వ్యక్తి కాదు. ఆమె సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారు. ఇలాంటి సమయంలో విచారణ అనేది పక్కదారి పడుతుంది. అలాంటప్పుడు ఆమె జైల్లోనే ఉండాలని" దర్యాప్తు సంస్థలు కోర్టుకు విన్నవించాయి. వారి వాదనలతో ఏకీభవించిన కోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయలేదు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడంతో.. కవితకు కూడా ఊరట లభిస్తుందని అందరూ భావించారు. కానీ అలా జరగలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి నాయకులు మరోసారి నిరాశలో మునిగిపోయారు. కాగా ఇటీవల కవిత అరెస్టుకు సంబంధించి తొలిసారి కేసీఆర్ స్పందించారు. బిడ్డ అరెస్టు అయితే ఈ తండ్రికి మాత్రం బాధ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారం కాలేదని ప్రభుత్వంపై ఉద్యోగుల అసంతృప్తి

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన దాదాపు పది నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపిస్తున్నాయి. నాంపల్లిలో ఉన్న తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు సోమవారం సమావేశమయ్యాయి.

డిమాండ్లు సాధించుకునేందుకు జేఏసీ ఏర్పాటుకు తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ సంఘాల నేతలు అంగాకరించారు. దీనికి చైర్మన్‌గా టీఎన్జీఓ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉంటారు. ప్రాతినిధ్యం వహించనున్నాయి. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉండే పీఆర్టీయూటీజీ సైతం వీళ్లతో కలవడం ఆసక్తిరేపుతోంది. మొత్తం 15 మందితో ఈ జేఏసీ ఏర్పాటు అయింది. అయితే రాష్ట్రంలో ఉన్న ఇతర సంఘాల నేతలను సంప్రదించి పూర్తి స్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. తర్వాత డిమాండ్ల సాధనపై ప్రభుత్వంతో సంప్రదింపులు చేయనున్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు దాటింది. 4 డీఏ బకాయిలు, పీఆర్సీ , హెల్త్ కార్డుల జారీ, సీపీఎస్ రద్దు, జీవో 317 సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఎటూ తేల్చలేదు. అయితే ఆర్థిక పరిస్థితిని దృష్టి పెట్టుకొని కొంత సమయం కావాలని సీఎం అభ్యర్థన మేరకు ఇన్ని రోజులు ఆగామని ఇకపై ఆగే పరిస్థితి లేదంటున్నాయి ఉద్యోగ సంఘాలు. ఇప్పటికే ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని అంటున్నారు. ప్రస్తుతానికి విదేశీ పర్యటనలో సీఎం ఉన్నారని ఆయన వచ్చిన తర్వాత ఉద్యోగ సంఘాల జేఏసీ వెళ్లి రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారంపై ఆయన నుంచి వచ్చిన స్పందన బట్టి తమ కార్యాచరణ ఉంటుందన్నారు జేఏసీ నేతలు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వందల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది కేవసం 30 మాత్రమే అన్నారు. మిగతా వాటిని దశల వారీగా పరిష్కించుకోవడానికి తాము సిద్ధమని తెలిపారు. ఆర్థిక సమస్యలు లేని వాటిపైనే ప్రధానంగా దృష్టి పెట్టి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికీ కొందరు ఉద్యోగులకు ఆలస్యంగా జీతాలు అందుతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగ సంఘాలు తీసుకెళ్తున్న సమస్యల చిట్టా ఇదే

నాలుగు డీఏ బకాయిలు విడుదల

సీపీఎస్ రద్దు

కొత్త పీఆర్సీ అమలు

జీవో 317 సమస్యల పరిష్కారం

పెండింగ్ బిల్లులు చెల్లింపు

టీచర్స్‌కి ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్

# వికారాబాద్ లో దొంగ స్వాములు

హైదరాబాద్: మీ పల్లెల్లో, మీ వీధుల్లో ఎవరెవరు తిరుగుతున్నారో గమనిస్తున్నారా? ముసుగులు వేసుకుని వస్తున్న మోసగాళ్లను గుర్తు పడుతున్నారా? గ్రామాల్లోకి దొంగలు చొరబడ్డారు. మూఢ నమ్మకాల పేరుతో, పిచ్చి పిచ్చి వేషధారణల్లో మాయ మాటలతో జనాలను నిలువు దోపిడీ చేస్తున్నారు. అప్రమత్తంగా లేకపోతే మీ ఒళ్లు, ఇల్లు గుల్లవ్వడం ఖాయం. ఇలాంటి ఘటనే వికారాబాద్ లో జరిగింది.ప్రజల నమ్మకాలు, బలహీనతలు ఆసరా చేసుకుని పబ్బం గడుపుకునే వారికి కొదవలేదు. అమాయకులే వారి టార్గెట్. పూజలు, హోమాలు, దోష నివారణల పేరుతో డబ్బులు, నగలు లూటీ చేస్తున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లాలో ఘరానా మోసం వెలుగు చూసింది. అయితే, ఇక్కడ బాధితుడు తేరుకుని దొంగ బాబాలకు బడితె పూజ చేశాడు. అమాయకులే టార్గెట్ గా బురిడీ కొట్టిస్తూ పబ్బం గడుపుకునే దొంగబాబాలు జనాలకు చిక్కారు. డబ్బులు, నగలు లూటీ చేయబోయి ప్రజల చేతిలో తన్నులు తిన్నారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ లో దొంగ బాబాలు హల్ చల్ చేశారు. నస్కల్ గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆగస్టు 10వ తేదీన మధ్యాహ్నం గుజరాత్ రాష్ట్రానికి చెందిన బొలెరో వాహనంలో ముగ్గురు బాబాలు, ఓ డ్రైవర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి వచ్చారు. అంతా కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత మెల్లగా జారుకునే ప్రయత్నం చేశారు. అయితే, శ్రీధర్ వారిని డబ్బులు అడిగాడు. ఈ సమయంలో శ్రీధర్ చేతిని పట్టుకున్న దొంగ బాబాలు..నీకు దరిద్రం పట్టిందంటూ భయపెట్టారు. ఈ దరిద్రం పోవాలంటే శాంతిపూజలు చేయాలని నమ్మబలికారు.

# మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు

మంథని: మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ సభ్యులు అన్నారు. మంగళవారం మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఏఎస్ఐ గాంధీ, షీ టీం సిబ్బంది స్నేహలత, సురేష్, మంథని పోలీసు సిబ్బంది, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# గిల్, కోహ్లీ వెనక్కి.. వన్డే ర్యాంకింగ్స్‌లో హిట్ మ్యాన్ దూకుడు




శ్రీలంకతో వన్డే సిరీస్ లో సత్తా చాటిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి చేరుకున్నాడు. రెండో స్థానంలో ఉన్న గిల్ ను వెనక్కి నెట్టి హిట్ మ్యాన్ ఈ ఘనత సాధించాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 763 రేటింగ్ పాయింట్స్ ఉంటే.. రోహిత్ శర్మ ఖాతాలో 765 పాయింట్స్ ఉన్నాయి. శ్రీలంకతో ఇటీవలే ముగిసిన వన్డే సిరీస్ లో రోహిత్ శర్మ 3 మ్యాచ్ ల్లో 157 పరుగులు చేసి టాప్ స్కోరర గా నిలిచాడు.

తొలి రెండు మ్యాచ్ ల్లో హాఫ్ సెంచరీలు చేసిన హిట్ మ్యాన్ తన ర్యాంక్ ను మెరుగుపర్చుకున్నాడు. దీంతో నాలుగో స్థానంలో ఉండాల్సిన రోహిత్ రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ సిరీస్ కు ముందు నాలుగో స్థానంలో ఉన్న రోహిత్ తాజా ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో కోహ్లీ, గిల్ లను వెనక్కి నెట్టాడు. రోహిత్ రెండో స్థానానికి చేరుకోవడంతో రెండో స్థానంలో ఉండాల్సిన గిల్ మూడో ర్యాంక్ కు.. మూడో స్థానంలో ఉండాల్సిన కోహ్లీ నాలుగో స్థానానికి పడిపోయాడు.

మూడేళ్ళ తర్వాత రీ ఎంట్రీ..? ఆసీస్ మాజీ కెప్టెన్‌పై ఐపీఎల్ ఫ్రాంచైజీల కన్ను

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ అగ్ర స్థానంలో ఉన్నాడు. టాప్ 4 లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఈ సంవత్సరం భారత్ కు వన్డే మ్యాచ్ లు లేవు. సెప్టెంబర్ నుంచి టెస్టులు, టీ20 మ్యాచ్ లతో బిజీ కానుంది. అంతర్జాతీయ క్రికెట్ లో కొనసాగకపోయినా వార్నర్ 7 ర్యాంక్ లో నిలిచాడు. భారత్ తో తాజాగా ముగిసిన వన్డే సిరీస్ లో అద్భుతంగా రాణించిన నిస్సంక 8వ స్థానంలో నిలిచాడు.

బౌలింగ్ విషయానికి వస్తే భారత ఆటగాళ్లలో ముగ్గురు భారత ఆటగాళు టాప్ 10 లో చోటు సంపాదించారు. కుల్దీప్ యాదవ్ నాలుగో స్థానంలో ఉన్నాడు. బుమ్రా 8 వ స్థానంలో నిలిచారు. మహమ్మద్ సిరాజ్ 5 స్థానాలను కోల్పోయి 10 వ ర్యాంక్ లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ టాప్ లో ఉన్నాడు. టీం ర్యాంకింగ్స్ లో టీమిండియా అగ్ర స్థానంలోనే కొనసాగుతుంది.

# రిటైన్డ్ ప్లేయర్ల జాబితా.. ఎవరి పర్సులో ఎంత?



పది సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ ఎడిషన్‌కు సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆగష్టు 15, 16 తేదీల్లో ప్లేయర్ల వేలం జరుగనుంది. ఈ నేపథ్యంలో పీకేఎల్‌లో భాగమైన పన్నెండు ఫ్రాంఛైజీలు.. అంతా కలిపి 88 మంది ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి.అయితే, అనూహ్య రీతిలో ప్రదీప్ నర్వాల్, పవన్ షెరావత్, మణిందర్ సింగ్, ఫజల్ అట్రాచలీ, మొహమ్మద్ రెజా తదితర స్టార్ ప్లేయర్లు ఈసారి వేలంలో పాల్గొననుండటం విశేషం.ఈ నేపథ్యం లో ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల పూర్తి జాబితా, వేలంలో ఆటగాళ్లను కొనేందుకు పర్సులో మిగిలి ఉన్న మొత్తం, వేలం ఆరంభ సమయం, లైవ్‌స్ట్రీమింగ్ ఎక్కడ తదితర వివరాలు మీకోసం..

పన్నెండు జట్లు ఇవే

తెలుగు టైటాన్స్, బెంగాల్ వారియర్స్, బెంగళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణెరి పల్టన్, తమిళ్ తలైవాస్, యూ ముంబా, యూపీ యోధాస్.

రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితా

తెలుగు టైటాన్స్

అంకిత్, ఓంకార్ నారాయణ్ పాటిల్, ప్రఫుల్ సుదమ్ జవారే, సంజీవి ఎస్, నీల్, శంకర్ భీమ్రాజ్ గడాయ్, అజిత్ పాండురంగ పవార్.

బెంగాల్ వారియర్స్

శ్రేయాస్ ఉమర్దండ్, ఆదిత్య ఎస్ షిండే, దీపక్ అర్జున్ షిండే, మహరుద్ర గార్జే, నీల్, విశ్వాస్ ఎస్, నితిన్ కుమార్.

బెంగళూరు బుల్స్

ఆదిత్య శంకర్ పవార్, అక్షిత్, అరుల్అనంతబాబు, ప్రతీక్, సౌరభ్ నందాల్, పొన్‌పార్తీబన్ సుబ్రమణియన్, సుశీల్, రోహిత్ కుమార్.

దబాంగ్ ఢిల్లీ

ఆశిష్, హిమ్మత్ అంతిల్, మనూ, యోగేశ్, నీల్, అన్ను మాలిక్, విక్రాంత్, నవీన్ కుమార్.

గుజరాత్ జెయింట్స్

నితిన్, ప్రతీక్ దహియా, రాకేశ్,బాలాజీ డి, జితేందర్ యాదవ్.

హర్యానా స్టీలర్స్

జయసూర్య ఎన్ఎస్, హర్దీప్, శివం అనిల్ పటారే, విశాల్ ఎస్ టాటే, జైదీప్, మోహిత్, వినయ్, రాహుల్ సేత్‌పాల్, ఘనశ్యామ్ రోకా మగర్.

జైపూర్ పింక్ పాంథర్స్

అభిజీత్ మాలిక్, అంకుశ్, అభిషేక్ కేఎస్, అర్జున్ దేశ్వాల్, రెజా మీరాఘెరి

పట్నా పైరైట్స్

అబినందన్ శుబాంశ్, కునాల్ మెహతా, సుధాకర్ ఎమ్, మనీశ్, అంకిత్, సందీప్ కుమార్.

పుణెరి పల్టన్

దదాసో శివాజీ పూజారి, నితిన్, తుషార్ దత్తాత్రేయ అధావడె, వైభవ్ బాలాసాహెబ్ కాంబ్లీ, ఆదిత్య తుషార్ షిండే, ఆకాశ్ సంతోశ్ షిండే, మోహిత్ గయత్, అస్లాం ముస్తఫా ఇనాందార్, పంకజ్ మోహితే, సంకేత్ సెహ్రావత్, అబినేశ్ నదరాజన్, గౌరవ్ ఖత్రీ.

తమిళ్ తలైవాస్

నితేశ్ కుమార్, నితిన్ సింగ్, రౌనాక్, విశాల్ చహల్, నరేందర్, సాహిల్, మోహిత్, ఆశిష్, సాగర్, హిమాన్షు, ఎం. అభిషేక్, నీల్.

యూ ముంబా

బిట్టు, గోకులకన్నన్ ఎం, ముకిలన్ షణ్ముగం, సోంవీర్, శివం, అమీర్ మొహ్మద్ జఫార్దనేశ్, రింకూ.

యూపీ యోధాస్

గగన గౌడ హెచ్ఆర్, హితేశ్, శివం చౌదరి, సుమిత్, సురేందర్ గిల్, అశూ సింగ్, నీల్.

ఒక్కో జట్టులో ఎంత మంది?

కనీసం 18 నుంచి అత్యధిక 25 మంది ఆటగాళ్లు ఒక్కో జట్టులో ఉండవచ్చు. ఇప్పటికి 88 మందిని ఆయా ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్నాయి గనుక 212 స్లాట్లు ఖాళీగా ఉన్నాయి.

ఎంత మంది విదేశీ ఆటగాళ్లు?

ఒక్కో జట్టులో కనీసం రెండు, అత్యధికంగా నలుగురు విదేశీ ప్లేయర్లు ఉండవచ్చు.

టీమ్ పర్సు వివరాలు: ఒక్కో ఫ్రాంఛైజీ రూ. 5 కోట్ల మేర పర్సు వాల్యూ కలిగి ఉంటుంది. అయితే, రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల కోసం చెల్లించిన మొత్తం పోగా.. మిగిలిన డబ్బుతో వేలంలో పాల్గొంటాయి.

# మరోసారి అత్యుత్తమ ర్యాంకు సాధించిన 'హిట్ మ్యాన్'..



వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి అత్యుత్తమ ర్యాంకును సాధించాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో తన తోటి బ్యాట్స్‌మెన్ శుభ్‌మాన్ గిల్‌ను వెనక్కి నెట్టి రెండవ స్థానాన్ని సాధించాడు.

రోహిత్ శర్మ ప్రస్తుతం రెండో స్థానంలో ఉండగా.. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ నంబర్ వన్ బ్యాట్స్‌మెన్ గా కొనసాగుతున్నాడు. కాగా.. రోహిత్ శర్మ ఇప్పటివరకూ ఎప్పుడూ నంబర్ వన్ బ్యాట్స్‌మెన్ ర్యాంకును సాధించలేదు. అయితే రాబోయే రోజుల్లో నంబర్ వన్ స్థానాన్ని పొందే అవకాశం ఉంది.

హిట్‌మ్యాన్‌గా పేరొందిన రోహిత్ శర్మ ఖాతాలో ప్రస్తుతం 765 రేటింగ్ పాయింట్లు ఉండగా.. బాబర్ ఆజం 824 పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ తన కెరీర్‌లో అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించాడు. రోహిత్ శర్మ 882 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ 909 పాయింట్లతో చాలా కాలం పాటు నంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నాడు. ప్రస్తుతం శుభ్‌మాన్ గిల్ మూడో స్థానంలో ఉన్నాడు. గిల్ ఖాతాలో 763 పాయింట్లు ఉండగా, విరాట్ 746 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు.

37 సంవత్సరాల వయస్సులో రోహిత్ శర్మ ప్రస్తుతం ఐసీసీ వన్డే, టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇండియా తరఫున నంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నాడు. టెస్టు క్రికెట్‌లో అతని ర్యాంకింగ్ 6వ స్థానంలో ఉంది. గత కొన్నేళ్లుగా రోహిత్ శర్మ తన ఆట తీరులో భిన్నమైన కోణాన్ని కనబరుస్తున్నాడు. అతను తన వికెట్ గురించి పట్టించుకోకుండా.. జట్టు కోసం వేగంగా పరుగులు సాధిస్తాడు. అయితే.. విరాట్ కోహ్లీ మాత్రం జట్టును నిర్వహించే పనిలో ఉంటాడు. రోహిత్ శర్మ దూకుడు బ్యాటింగ్ జట్టుకు మంచిదే అయినప్పటికీ.., టీమిండియా మిడిల్ ఆర్డర్ అనుకున్నంత స్థాయిలో ప్రదర్శన కనబరచలేకపోతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**